

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 297 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 24, సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


- హైదరాబాద్ కు అండ హైడ్రానే
- హైడ్రా కన్నా తోపు ఎవ్వడు లేడు ఇక్కడ
- ఒక్కసారి వర్షంలో నిలబడి పనిచేస్తే హైడ్రా విలువ తెలుస్తుంది
- భయంకరమైన వర్షాన్ని భరిస్తూ పని భారాన్ని మోస్తున్న హైడ్రా
- హైడ్రా విషయంలో సీఎం రేవంత్ రెడ్డి దూర దృష్టి మహా అద్భుతం
- ఆత్మగౌరవ పనికి ప్రతీకగా నిలుస్తున్న హైడ్రారెవెన్యూ చట్టాలపై అవగాహన
- రాహిత్యలు విమర్శలు చేస్తున్నారు
- భూసంస్కరణల చట్టం ఏర్పడక ముందు నుండి కబ్జాలు ఉన్నాయి
- రజాకారులప్పటి భూ రెవెన్యూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోండి
- హైడ్రా విమర్శలపై అత్యద్భుతంగా సమాధానాలు ఇస్తున్న కమిషనర్ ఐజి రంగనాథ్ డాక్టర్ బరిగెల శివ



# హైడ్రాను.. అవమానిస్తున్నారా !



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలవడమే తప్ప వ్యతిరేకంగా పనిచేసే అధికారి హైడ్రా కమీషనర్ ఐజి ఏవి రంగనాథ్ ఐపీఎస్ కాదని డాక్టర్ బరిగెల శివ హైడ్రా గొప్పతనాన్ని మరోసారి ప్రశంసించారు.లీగల్ సమస్యలపై ఉన్నత స్థాయిలో పఠనం చేస్తూ అధ్యయనం చేస్తూ అవగాహన చేసుకుని ముందుకెళ్లే ఐపీఎస్ అధికారులలో అత్యంత పరిజ్ఞానం కలిగిన అధికారిగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ప్రత్యేకమైన గుర్తింపు ఉందని దాని ప్రభావం నేడు బతుకమ్మ కుంట పునర్నిర్మాణంతో పాటు సుందరీకరణ కనపరుస్తున్న విధానం స్పష్టంగా తేట తెల్లగా కనిపిస్తుందన్నారు.పేదల ఇండ్లు కూల్చేది లేదంటూ హైడ్రా పలుమార్లు స్పష్టం చేసిందన్నారు.గతంలో చెరువుల కబ్జాలను కాపాడడం కోసం కఠినంగా వ్యవహరించి పేదల ఇల్లు కూల్చిన పిదప పేదవాళ్లకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం తో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో హైడ్రా చూపిస్తున్న అరుదైన ప్రభావం మరి ఏ సంస్థ చూపించలేక పోయిందన్నారు.ప్రతి వ్యక్తికి నోరు ఉంది కదా అని ఏది పడితే అది వాగడం సరైంది కాదన్నారు. ఇప్పటివరకు 923 ఎకరాల భూమిని కాపాడడమే కాకుండా 50 వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించారంటే హైడ్రా గట్స్ ని పూర్తిస్థాయిలో

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ


జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



## వన దేవతలకు నిలువెత్తు బంగారం సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

జై భీమ్ న్యూస్ ములుగు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు వారికి ఆశీర్వచనం అందించారు. అంతకుముందు శ్రీ సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లకు ముఖ్యమంత్రి నిలువెత్తు (68 కిలోలు) బంగారం సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వెంట మంత్రులు కొండా సురేఖ , పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, గిరిజన ప్రాంత ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.






## త్వరలోనే నోటిఫికేషన్ విడుదల

స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల ఖరారుకు కలెక్టర్ల ముమ్మర కసరత్తు

సర్కారుకు సీల్డ్ కవర్‌లో అందజేత

పరిశీలించి జీఓ ఇవ్వనున్న ప్రభుత్వం.. ఆ తర్వాత నోటిఫికేషన్!

రిజర్వేషన్లకు 6 రకాల నివేదికలిచ్చిన కమిషన్..

దాని ప్రకారమే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు

4

## ముంపు సమస్యను పరిష్కరించండి

నాలాలను విస్తరించాలంటూ విజ్ఞప్తులు

హైడ్రా ప్రజావాణికి 49 ఫిర్యాదులు

5




## శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి ప్రణాళికపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష

3



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# హైడ్రాను అవమానిస్తున్నారా !

మొదటి పేజీ తరువాయి

మెచ్చుకోవాలన్నారు.కొంతమంది కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవడానికి హైడ్రా ఒక్కటి చాలు అని తీవ్ర విమర్శలు గుప్పిస్తుంటే మరోవైపు మేధావుల సంఘం అంతా కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాదులో మళ్లీ తిరిగి నిలబడాలంటే కేవలం హైడ్రా ఒక్కటే చాలానే రీతిలో ప్రశంసలు కురిపిస్తున్నారన్నారు.రెవెన్యూ చట్టాలు పూర్తిగా అభ్యాసం చేస్తూ అధ్యయనం చేసిన పిదపనే సమస్యల పట్ల అనర్గలంగా మాట్లాడటం గాని ప్రజల్ని ప్రభావితం చేయడం గానీ విమర్శించడం చేయడం గానీ ప్రయత్నాలు చేయొచ్చు అన్నారు.10 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ చట్టాలలో విపరీతమైన మార్పులు సంభవించాయని ఒక వైపు ధరణి మరోవైపు భూభారతి చట్టాలు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డాయని వాటి వల్ల భూములు అత్యధిక సంఖ్యలో కబ్జాలు చేయబడడమే కాకుండా చెరువులన్నీ పూర్తిగా నిర్వీర్యం కాబడ్డాయన్నారు.అసైన్డ్ భూములు అమ్మకానికి కొనడానికి వీలులేదని తెలిసినప్పటికిని తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తో పాటు ఇతర జిల్లాలో లక్షల ఎకరాల అసైన్డ్ భూములు అమ్ముడుపోవడమే కాకుండా క్రయవిక్రయాలు జరిగి ఆయా భూములలో పెద్ద పెద్ద భవనాలు వెంచర్లు ఇండ్లు నిర్మించబడ్డాయన్నారు.సీలింగ్ భూములు లక్షల కొద్ది ఎకరాలు పూర్తిగా కబ్జాలు చేయబడగా జిల్లా కలెక్టర్ల పుణ్యమా అని ధరణి చట్టాన్ని అడ్డం పెట్టుకొని తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో వెంచర్లు చేయబడ్డాయన్నారు.హైదరాబాదులో హైడ్రా తన పరిధి దాటి పనిచేస్తుందని హైడ్రా చేస్తున్నటువంటి పనులలో భౌతికంగా పనిచేయడానికి విమర్శకులు ముందుకు రావాలన్నారు.కామర్షియల్ భూములను కబ్జాలు చేయబడిన భూములను వెతికి పట్టుకొని కాపాడుతున్న హైడ్రా చెదిరిపోయిన చెరువులను పునర్నిర్మించడంలో ఎంతో ఆసక్తిని కనపరుస్తుండటమే కాకుండా చెరువుల పునరుద్ధరణ చేసి నిరూపిస్తుందన్నారు.ముఖ్యంగా కామర్షియల్ కాంప్లెక్స్ యజమానులు చేస్తున్న కబ్జాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తూ కబ్జాలను కూల్చివేయడమే కాకుండా చాలా చోట్ల ఫెన్సింగ్ నిర్వహిస్తూ థిస్ ల్యాండ్ బిలాంగ్స్ టు హైడ్రా అండ్ గవర్నమెంట్ అండ్ ది ట్రెస్ ప్రాసర్స్ విల్ బి ప్రాసిక్యూటెడ్ అనే వార్నింగ్ బోర్డులు నిర్వహిస్తూ ప్రభుత్వ భూములకు రక్షణగా నిలుస్తుందన్నారు.మంచిని మంచి చెడును చెడు అంటూ మేధావులు సమాజాన్ని ప్రభావితం చేయాల్సిన సమయాల్లో ఎవరి మెప్పుకోసం ఎవరి స్వలాభం కోసం ఎవరిని విమర్శిస్తున్నామో ఎటువైపు నడుస్తున్నామో మేధావులు అర్థవంతమైన సందేశాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులలో ప్రతి దానిని విమర్శించే హక్కు ప్రతి ఒక్క పౌరునికి స్వచ్ఛందంగా స్వతహాగా ఉంటుంది గానీ ప్రభుత్వాలని వ్యతిరేకించడంలో తప్పేమీ లేదు గాని వ్యవస్థను వ్యతిరేకిస్తూ అబాసుపాలు కావద్దన్నారు. హైడ్రా సృష్టిస్తున్న ప్రజా స్వప్రయోజనాలు ఉపఖండాలు దాటుతున్నాయని హైడ్రాను గౌరవించకపోయిన పర్లేదు గాని ఆధారాలు లేని విమర్శలు చేయడం సరికాదన్నారు.ప్రజా క్షేత్రంలో ఒకే రకమైన విమర్శలు గుప్పించడం సరికాదు గాని అన్ని పార్టీలను సమపాలుగా విమర్శిస్తూ ప్రజల పక్షాన నిలబడడం ఎంతో గొప్పదనంగా భావించాల్సి ఉంటుందన్నారు హైదరాబాదును మెరుగుపరుస్తున్నది హైడ్రా లాంటి సంస్థ అని గతంలో వర్షాలు పడుతున్న ప్రతిసారి ప్రాంతాలన్నీ నీటిమయంతో మునిగిపోయి కొన్ని ప్రాంతాలు కొట్టుకుపోవాల్సిన పరిస్థితిలు ఏర్పడినప్పుడు నష్టపరిహారంగా ప్రతి కుటుంబానికి పదివేల రూపాయల చొప్పున తెలంగాణ రాష్ట్ర సొమ్మును ఆర్థికంగా సహాయం చేసిన దాఖలాలు కలవన్నారు.అలాంటిది 2025 సంవత్సరంలో అత్యధిక వర్షాలు హైదరాబాద్ ప్రాంతాన్ని అతలాకుతలం చేసినప్పుడు కేవలం ఒకే ఒక హైడ్రా అనే సంస్థ ప్రభుత్వానికి ఖర్చు తగ్గించడంతోపాటు హైదరాబాదును రెప్పపాటులో ఆదుకొని తీరిందన్నారు.దేశం మొత్తం హైదరాబాద్ వైపు చూస్తున్నప్పుడు హైడ్రా సృష్టిస్తున్న అద్భుతాలను దేశంలోని ప్రతి రాష్ట్రం కొనియాడిందన్నారు.ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న హైడ్రాను ప్రభుత్వ సంస్థగా పూర్తి హక్కులు కల్పిస్తూ ఆదుకుంటుండడం అద్భుతమైన విషయంగా పరిగణించాల్సి ఉంటుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదు లాంటి ప్రాంతాన్ని ఎక్కువ చోట్ల కబ్జాలు నిర్వహించింది రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులేనన్నారు.ప్రజల అనుమానాల పట్ల ప్రజలు అందిస్తున్న ప్రశ్నల పట్ల ప్రజా ప్రతినిధులు వ్యతిరేకిస్తున్న వ్యతిరేకత పట్ల ప్రతి సమస్యకు పరిష్కారం మార్గాన్ని చూపిస్తూ సమాధాన భరితమైన పనిని నిర్వహిస్తూ అనుమానాలను నివృత్తి పరుస్తున్న హైడ్రా తెలంగాణ రాష్ట్రంగా వ్యాప్తి చెందాలని నాలుగు కోట్ల మంది ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారన్నారు.ఒక్క హైదరాబాదులోనే ఇంతటి సత్ఫలితాలను చూపిస్తున్న హైడ్రా తెలంగాణ రాష్ట్రంగా విస్తరించినట్లయితే ప్రతి జిల్లాలో హైడ్రా ప్రభంజనం ఆకాశాన్ని చేరిపోయే విధంగా ప్రభుత్వానికి పేరు తెచ్చిపెట్టగలదన్నారు.ప్రభుత్వ వ్యవస్థలు అలసత్వంతో అవినీతితో అక్రమాలతో ప్రజా వ్యతిరేకతను సంపాదించుకుంటూ సంతరించుకుంటూ కొన్నిచోట్ల ప్రభుత్వానికి చెడు పేరు చేస్తున్నప్పుడు హైడ్రా లాంటి ప్రజాదారణకు దోహదపడే విధమైనటువంటి అత్యద్భుతమైన సంస్థ ప్రజలకు అందుబాటులోనికి రాగలిగితే ప్రజల కష్టాలకు ప్రజల నష్టాలకు ప్రభుత్వమే నేరుగా పనిచేయాల్సిన పనిలేదు గాని హైడ్రా అన్ని విధాల ఆదుకొని తీరుతుందనే పూర్తి విశ్వాసం నమ్మకం ప్రజలకు ఎప్పుడో ఏర్పడిందన్నారు.హైదరాబాదులో చాలాచోట్ల ప్రభుత్వ సంస్థలు పనిచేయలేని స్థితిలో హైడ్రా అన్ని విధాలుగా తన పని తన పురోగతిని ఎప్పటికప్పుడు కనపరుస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఆన్లైన్ బిల్లింగ్ అనుమతులపై మొట్టమొదటగా మేధావులకే అవగాహన లేకుండా పోతుందన్నారు హైడ్రా లాంటి సంస్థ ఆన్లైన్ అనుమతుల బాగోతాలను గ్రామస్థాయి అనుమతుల బాగోతాలను మున్సిపల్ అండ్ డెవలప్మెంట్ అనుమతుల బాగోతాలను సాంకేతిక పరిజ్ఞాన కోణంలో వెలికితీస్తూ వాటి అనుమతుల లోపాలతో పాటు న్యాయస్థానాల్లో వేయబడ్డ కోర్టు కేసులను సైతం అధిగమిస్తూ కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు అదిమీ పట్టుకోని చెరువులను ప్రభుత్వ భూములను అసైన్డ్ భూములను సీలింగ్ భూములను, నాల భూములను కాపాడుతూ హైదరాబాద్ రక్షణగా నిలుస్తుందన్నారు.హైడ్రా తన సొంత స్వార్థం కోసం పనిచేస్తే ఏ విధమైన నిందలైన వేసుకోవచ్చు గాని తెలంగాణ రాష్ట్రానికి రాజధానిగా నిలుస్తున్న హైదరాబాద్ లాంటి ప్రాంతానికి రక్షణగా నిలుస్తుండగా తప్పులు చేస్తున్నారని నిలదీయడం ఒకరకంగా సమాజాన్ని తప్పుతో పట్టియడమేనన్నారు.2004, 2006, 2009, 2013, 2017, ఇలా చెప్పుకుంటూ పోతే 2000 సంవత్సరం తర్వాత గ్రామపంచాయతీ లేఅవుట్ల ద్వారా కొనుగోలు చేయబడిన భూములు నేడు కామర్షియల్ వెంచర్లుగా వెలుగొందుతూ విల్లాలు ప్లాట్లు వెంచర్ల రూపంలో అమ్మకాలకు పెడుతూ కోట్ల వేల రూపాయల్లో ఆస్తులు సంపాదిస్తున్న భూ వ్యాపారస్తులను ఒక్కొక్కటిగా ఏరి పట్టేయడంలో హైడ్రా సంస్థ అత్యంత పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తుందన్నారు.కొన్ని విద్యాసంస్థలపై నిర్దిష్టమైన ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు స్టే ఆర్డర్లు ఉంటుండగా వాటన్నిటిని అధిగమించడం కోసం హైడ్రా సంస్థ ఇప్పటికే ప్రతి వాదనలు వినిపించడం కోసం కౌంటర్స్ దాఖలాలు చేసుకుందన్నారు.న్యాయస్థానాలలో స్టేటస్కోస్,స్టే ఆర్డర్స్ ,సెట్ ఏ సైడ్ లాంటి కేసులలో హైడ్రా రాచితూచి అడుగులేస్తుండడం దానిని తెలంగాణ మేధావులు హైడ్రా వెనుకబాటు తనంలా భావించాల్సిన అవసరమేమీ లేదన్నారు.సంబంధం లేకుండా ఏకవచనాలతో వాగినంత మాత్రాన హైడ్రా విలువలు ఎప్పుడు తగ్గిపోవున్నారు ప్రజలకు ఏది మంచో ఏది చెడో ఏది మేలో ఏది అద్భుతమో మనకన్నా హైడ్రా కమిషనర్ ఐజి ఏవి రంగనాథ్కు చాలా బాగా తెలుసునని అలాంటి పరిజ్ఞానం కలిగిన అధికారిని తీవ్రమైన విమర్శలతో సమాజం దృష్టిలో తప్పుగా చూపించాలని ప్రయత్నం చేస్తూ హైడ్రాపై విమర్శలు చేస్తుండడం విమర్శకుల వ్యక్తిగతంగా భావించాలన్నారు.ప్రజలను చైతన్య పరచడం అంటే పక్కదారి పట్టించడం కాదని ఇరువైపులా వాదనలు ఇరువైపులా దస్తావేజుల పరిశీలనలు క్షుణ్ణంగా పరిశీలిస్తూ అధ్యయనం చేస్తూ ఎటువైపు తప్పులు జరుగుతున్నాయో స్పష్టమైన నిర్ధారణకు వచ్చిన తర్వాతనే విమర్శలు గుప్పిస్తూ సమాజాన్ని నిజాయితీ వైపు నడిపించేలా ప్రభావితం చేయాలన్నారు.హైడ్రా సిబ్బంది తిప్పలు ప్రభుత్వం చూసుకుంటుంది గాని మనకు మనమే స్వతహాగా ఇబ్బందుల్లో హైడ్రా సిబ్బంది అంటూ మాటలు జారుతుండడం మంచిది కాదన్నారు.ఒక వ్యవస్థ మురికి నీటిలో వర్షపు నీటిలో డ్రైనేజీ నీటిలో కుంటలలో బురదకుంటలో మురికికుంటలో గంటల తరబడి భౌతికంగా నిలబడి పనులు చేయడం ఎవరి తరం కాకపోగా అది అంత సులభమైన విషయం ఏమి కాదని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు.అర్ధరాత్రి వేళ తెలంగాణ రాష్ట్రంలో బీభత్సమైన వర్షపాతాన్ని భరిస్తూ నిద్రాహారాలు మాని మేల్కొని పనిచేస్తున్న సంస్థ ఏదైనా ఉందంటే అది కేవలం ఒక హైడ్రానే నన్న సంగతిని మనం ఎవ్వరం గుర్తించిన గుర్తించకపోయినా నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలు కండ్లరా చూస్తున్నారన్నారు.హైడ్రాను నిర్మించిన ప్రభుత్వానికి మరొకసారి కృతజ్ఞతలు తెలుపాలన్నారు.ఇతర సంస్థలలో జరుగుతున్న లోపాలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని నిలదీయడం సబబుగా భావించి వచ్చేమో గాని హైడ్రాను విమర్శిస్తూ అబాసుపాలు చేస్తున్నామని భావిస్తున్న ప్రతి ఒక్కరు మనకు మనమే ప్రజల్లో పలుచనైపోతూ అభాసుపాలవుతున్న మన్న సంగతిని ఏ ఒక్కరం మర్చిపోవద్దన్నారు.మనం ఏదైతే చేయగలమో దాన్ని పూర్తిగా విశ్వసించాలన్నారు అలాంటి నిర్వచనానికి సాక్షాత్తు నిదర్శనంగా నిలుస్తూ హైదరాబాద్ ప్రాంతాన్ని ఒంటి చేత్తో రక్షించడానికి తీవ్రంగా కృషి చేస్తున్న హైడ్రాను చుసి ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తున్న ప్రభుత్వ పక్ష నేతలు ప్రతిపక్ష నేతలు వ్యాపారులు సంపన్నులు ఎవరు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. ప్రతిరోజు ఒక ఛాలెంజ్ తో కూడిన అంశాన్ని తీసుకొని ముందుకు సాగుతున్న హైడ్రాకు చాతనైతే సహకరిద్దాం లేదంటే సమయస్ఫూర్తితో మౌనం వహిద్దాం గాని విమర్శలే పనిగా పెట్టుకుని వేగిరపడొద్దన్నారు. అన్నిటికన్నా మించి తెలంగాణ రాష్ట్రంలో హైడ్రా కన్నా తోపు ఎవ్వడు లేడన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**జై భీమ్ న్యూస్ వరంగల్**

స్వాతంత్ర్య సమరయోధుడు, స్వరాష్ట్రం కోసం సర్వస్వం త్యాగం చేసిన తెలంగాణ బాపూజీ స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఆ మహనీయునికి ఘనంగా నివాళ్లార్పించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా వారు ఎర్రబెల్లి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిది. 1969లో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, మంత్రి పదవిని కూడా త్యజించిన త్యాగశీలి. మూడు దశల ఉద్యమాలకు ఊపిరిలూదిన మహెూన్నతమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ. విశాలాంధ్రను తీవ్రంగా వ్యతిరేకించి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల కోరిక మేరకు మంత్రి పదవికి రాజీనామా చేయడం అప్పట్లో సంచలనం సృష్టించింది. 2000లో మలి దశ ఉద్యమం ప్రారంభించిన కే.సీ.ఆర్.ను ప్రోత్సహించడమే కాదు సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న తన నివాస బంగ్లా జలదృశ్యంను టీ.ఆర్.ఎస్ ప్రధాన కార్యాలయానికి ఇచ్చారు. ఇక్కడే తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించింది. తెలంగాణ కోసం ఉద్యమించి, ఉద్యమకారులతో ఇందిరాపార్కు వద్ద సత్యాగ్రహ దీక్ష, ఢిల్లీలో చలిని లెక్క చేయకుండా జంతర్‌మంతర్‌లో సత్యాగ్రహం చేయడం ఆయన పోరాట స్ఫూర్తికి నిదర్శనం. తెలంగాణా అంతటా బస్సుయాత్ర చేపట్టి, చార్మినార్ నుంచి అమరవీరుల స్థూపం వరకు పాదయాత్ర నిర్వహించారు. ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకపోతే సమాంతర ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని తేల్చిచెప్పారు. జన్మభూమి రుణం తీర్చుకోడానికి 2010లో తన స్వగ్రామం వాంకిడిలో లక్ష్మణ్ సేవాసదన్ స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. సంస్థ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు.

# జాగ్రత్తలు తీసుకుంటూ దేవీ నవరాత్రులు జరుపుకుందాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**జై భీమ్ న్యూస్ వరంగల్**

దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అన్నారు.పోలీస్ శాఖ మహిళలు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాల్లో, దుర్గామాత అమ్మవారు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పెట్రోలింగ్, విజబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వేడుకలు జరిగే అన్ని ప్రాంతాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు పోలీసు యంత్రాంగం గట్టి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఉత్సవాలు సజావుగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అగ్ని ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అన్ని దుర్గామాత విగ్రహాలను జియో ట్యాగ్ చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలు తమ ఇళ్ల ముందు బతుకమ్మ ఆడతారు కాబట్టి బహిరంగ ప్రదేశాలు అవసరమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను చేయాలని సీ.పీ ఆదేశించారు.

# జిల్లా కోర్టులో సైకిల్, స్కూటర్ స్టాండ్‌కు బహిరంగ వేలం

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ జిల్లా కోర్టులో 2025-26 సంవత్సరానికి గాను సైకిల్, స్కూటర్, కారు స్టాండ్ నిర్వహణ అనుమతి కోసం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సైకిల్ స్కూటర్ స్టాండ్ నిర్వహణకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు సూపరింటెండెంట్ ( అకౌంట్స్), ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్ట్ హనుమకొండ పేరున 27వ తేదీన మూడు గంటల్లోగా రూ. 1000 ని డిపాజిట్ చేసి అదే రోజున సాయంత్రం నాలుగు గంటలకు కోర్టు కాంప్లెక్స్ లో నిర్వహించే బహిరంగ వేలంలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. నియమ నిబంధనల మేరకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ప్రకటనలో వెల్లడించారు.

# జిల్లా కోర్టు సముదాయం ప్రాంగణంలో సీసీ కెమెరాల మెయింటెనెన్స్ కోసం సీల్డ్ కొటేషన్స్ కు టెండర్ల ఆహ్వానం

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు జిల్లా కోర్టు సముదాయం ప్రాంగణంలో ఉన్న 69 కెమెరాలు,జిల్లా కోర్టు సముదాయం హనుమకొండ ప్రాంగణంలోని టెన్ కోర్టుల సముదాయంలో ఉన్న 95 కెమెరాలతో సహా మొత్తం 164 కెమెరాలతో కూడిన సీసీటీవీ వ్యవస్థని నవంబర్-2025 నుండి అక్టోబర్-2026 వరకు వార్షిక నిర్వహణ కోసం సీల్డ్ కొటేషన్లు 07.10.2025 రోజు వరకు ఏ పని దినములోనైననూ సాయంత్రం 05.00 గంటలలోపు జిల్లా జడ్జి, హనుమకొండకు దరఖాస్తు సమర్పించాలని హనుమకొండ జిల్లా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అజీమ్ సూచించారు.పూర్తి వివరాల కోసం హనుమకొండ డిస్ట్రిక్ట్ కోర్ట్ వెబ్ సైట్ చూడగలరు.

# అత్యవసర సేవల కోసం ప్రజలు 108, 102 వాహనాలను వినియోగించుకోవాలి


**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలో అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలు, గర్భిణీ స్త్రీలు, ప్రసవానంతర స్త్రీలు, శిశువుల సేవల కోసం 102 వాహనాలను వినియోగించుకోవాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు. మంగళవారం తన ఛాంబర్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రస్తుతం 17 %-% 108 వాహనాలు, 7 %-% 102 వాహనాలు పనిచేస్తున్నాయని తెలిపారు. అయినప్పటికీ ఐనవోలు, నడికూడ, ఆత్మకూర్, ధర్మసాగర్, ముల్కనూర్, పరకాల, దామెర, వేలేరు మండలాలలో ఈ సేవల వినియోగం తక్కువగా ఉన్నట్లు గమనించామని పేర్కొన్నారు.

**108 వాహనాల ప్రాధాన్యం..**

వైద్య సిబ్బందితో సమన్వయంతో నిపుణులైన సిబ్బంది సేవలు. రోడ్డు ప్రమాదాలు, కార్డియాక్, పాయిజన్, స్ట్రోక్, శ్వాస సమస్యలు, ఫిట్స్, అపస్మారక స్థితి, తీవ్రమైన జ్వరం వంటి అత్యవసర పరిస్థితుల్లో వినియోగం. ఆగస్టు నెలలో 1,827 మంది 108 సేవలు వినియోగించుకోగా, అందులో 125 మంది గర్భిణీ స్త్రీలు, 109 మంది కార్డియాక్ రోగులు ఉన్నారని వివరించారు. నవజాత శిశువుల కోసం ప్రత్యేక అంబులెన్స్ కూడా అందుబాటులో ఉందని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో వరంగల్ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ నసీరుద్దీన్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మంజుల, డాక్టర్ ఇక్తదార్ అహ్మద్, డెమో వి. అశోక్ రెడ్డి, హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ ఎం. శ్రీనివాస్, వరంగల్ కో ఆర్డినేటర్ భరత్ కుమార్ పాల్గొన్నారు.



# మహిళలు వైద్య శిబిరాలను తప్పక వినియోగించుకోవాలి

**డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య**
**జిల్లాలో ప్రత్యేక నిపుణులచే వైద్య శిబిరాలు**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మహిళల ఆరోగ్య సదుపాయాల కోసం స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ లో భాగంగా జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను మహిళలు తప్పక వినియోగించుకోవాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ ఏ. అప్పయ్య పిలుపునిచ్చారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు, రాష్ట్ర కమిషనర్ కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ శిబిరాలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ఇప్పటికే ఈ నెల 17న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రారంభించారు.

శిబిరాల షెడ్యూల్..

24 సెప్టెంబర్ – పీహెచ్‌సీ దామెర, సిద్ధాపూర్

25 సెప్టెంబర్ – రాయపర్తి, ఐనవోలు

26 సెప్టెంబర్ – శాయంపేట, కొండపర్తి

27 సెప్టెంబర్ – ముల్కనూర్, కమలాపూర్


29 సెప్టెంబర్ – వంగర, ఉప్పల్

01 అక్టోబర్ – వేలేరు పీహెచ్‌సీ

**డీఎంహెచ్ఓ సూచనలు...**

క్యాంపులకు హాజరయ్యే మహిళలు ఆధార్ కార్డు ప్రతిని తప్పనిసరిగా తీసుకురావాలి. ఒక్కో రోజు ఒకో ప్రత్యేక వైద్యుడు సేవలందిస్తారు. ఆశలు, ఏఎన్ఎంలు తమ పరిధిలోని మహిళలను షెడ్యూల్ ప్రకారం శిబిరాలకు తీసుకురావాలి. ఆత్మకూర్ ప్రత్యేక వైద్య శిబిరాన్ని పరిశీలించిన డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, ఇప్పటికే 40 ప్రత్యేక శిబిరాలు ఐదు రోజుల్లో నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ వైద్యాధికారి డాక్టర్ స్వాతి, స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ అక్షర బిందు, డాక్టర్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా కొనసాగుతున్న వేములవాడ ఆలయ విస్తరణ పనులు




**వేములవాడ జై భీమ్ న్యూస్**

దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ రాజన్న ఆలయంను టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయడానికి అధికారులు చేపట్టిన విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆలయ పరిసరాల్లోని నిర్మాణాలను తొలగిస్తున్నారు. గత వారం ఆలయం ముందు భాగంలో ఉన్న కళాభవన్ కూల్చివేయగా, తాజాగా ఆలయం వెనుక భాగంలోని ఆలయ ఈవో కార్యాలయంను కూల్చివేశారు. అలాగే ప్రసాదాల తయారీ విభాగం, ఓపెన్ స్లాబ్, గోదాం, నివేదనశాల, ప్రసాదాల విక్రయ కేంద్రాలు కూడా తొలగించనున్నారు. అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత భక్తులకు మరింత విస్తృత వసతులు, సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని అధికారులు తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలుశిక్ష పలువురికి జరిమానా

**వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే సుజాత**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ మినిస్టర్**

గౌరవ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్, అదనపు డీసీపీ ఆర్. ప్రభాకర్ రావు, ఏసీపీ టీ సత్యనారాయణ పర్యవేక్షణలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించబడ్డాయి. ఈ తనిఖీల్లో పట్టుబడిన 16 మంది వ్యక్తులను మేజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం ఎదుట హాజరు పరిచారు. అందులో మొహ్మద్ యాకుబ్ పాషా తండ్రి చాంద్, శంబునిపెట్, జరుపుల వీరు నాయక్ తండ్రి రూప నాయక్ మహాముతారం, భూపాలపల్లి వారికి 2 రోజుల జైలు శిక్ష విధించి హుజురాబాద్ సబ్ జైలుకు పంపించారు. మిగతా 14 మందికి రూ.15,500 జరిమానా, అలాగే డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడిపిన ఒకరికి రూ.500 జరిమానా విధించబడింది అని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే. సుజాత తెలిపారు.

# శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి ప్రణాళికపై ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం

**జై భీమ్ న్యూస్ ములుగు**

వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభం కానున్న ఆసియాలోని అతిపెద్ద ఆదివాసీ గిరిజన జాతర శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి ప్రణాళికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా ఆలయ సమగ్ర అభివృద్ధి చేపట్టాలని భావించిన ముఖ్యమంత్రి మేడారంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. మేడారం ఆలయ సమీపంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ , పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ధనసరి అనసూయ సీతక్క , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సలహాదారు వేం నరేందర్ రెడ్డి , తెలంగాణలోని గిరిజన ప్రాంత ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఉన్నారు.



# ఎమ్మార్పీఎస్ నాయకుడిపై కేసు నమోదు

**హసన్ పర్తి ఇన్‌స్పెక్టర్ వట్టే చేరాలు**

**హన్మకొండ జిల్లా (హసన్‌పర్తి) జై భీమ్ న్యూస్**

మద్యం మత్తులో విచక్షణ కోల్పోయి ఓ ప్రధాన పత్రిక విలేఖరిని ఫోన్ చేసి దూషిస్తూ, బెదిరింపులకు పాల్పడిన ఎమ్మార్పీఎస్ నాయకుడు ఆరేపల్లి పవన్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే, హసన్‌పర్తి మండలానికి చెందిన విలేఖరి ఫిర్యాదు మేరకు, ఈ నెల 16న రాత్రి సుమారు 9 గంటల ప్రాంతంలో పవన్ ఫోన్ చేసి దుర్భాషలాడాడు. మీ పత్రికలో తన పేరు ఎందుకు రాయలేదంటూ విలేఖరిని బ్లాక్‌మెయిల్ చేస్తూ, బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాక, నేనే అంబేద్కర్‌ను తీసుకొచ్చాను, సమాజాన్ని చదివించాను, మీరంతా నాకు మొక్కాలి అంటూ హుకుం జారీ చేస్తూ దుర్భాషలాడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫోన్ రికార్డు ఆధారంగా విచారణ జరిపిన పోలీసులు, నిందితుడు ఆరేపల్లి పవన్‌పై బిఎన్ఎస్ సెక్షన్లు 351(2), 292, 355 కింద కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ వట్టే చేరాలు తెలిపారు.

# కమలాపూర్ పీహెచ్‌సీలో స్వస్థనారి-సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరాలు

**మండలంలోని మహిళలు వినియోగించుకోవాలి**
**పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నాగరాజు**

**హన్మకొండ జిల్లా (కమలాపూర్) జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న స్వస్థనారి%–%సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా, హనుమకొండ జిల్లా కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ స్పెషలిస్ట్ వైద్యులచే స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహిస్తున్నారు. మహిళలు, పిల్లలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో భాగంగా తప్పనిసరిగా ఈ శిబిరాలను వినియోగించుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నాగరాజు సూచించారు.



**శిబిరాల షెడ్యూల్..**

24.09.2025 – గైనకాలజీ వైద్య సేవలు, 25.09.2025 – జనరల్ మెడిసిన్ సేవలు, 27.09.2025 – మెగా హెల్త్ క్యాంపు, 29.09.2025, 01.10.2025, 02.10.2025 – ప్రత్యేక వైద్య సేవలు. ఈ వైద్యశిబిరంలో పాల్గొననున్న వైద్యులు.. డాక్టర్ అక్షర – గైనకాలజిస్ట్, ఎంజీఎం, డాక్టర్ ఆఫ్రిన్ – జనరల్ మెడిసిన్, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి – పీడియాట్రిక్స్. కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నాగరాజు కోరారు.

# సింగరేణి అభ్యున్నతికి కృషి

## కాకా నుంచి నేటి వరకు ప్రత్యేక శ్రద్ధ: వివేక్

**పెద్దపల్లి,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్):**

సింగరేణి సంస్థ లాభాల్లో ఉండడానికి దివంగత నేత, తన తండ్రి కాకా వెంకటస్వామి కారమణని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. కాకా నుంచి తన తనయుడి వరకు సింగరేణి ఉన్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని శాంతి నగర్ ఏరియాలో ఉన్న దుర్గా మాత మండపంలో మంత్రి వివేక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్‌కి ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు, రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. 1995లో సింగరేణి నష్టాల్లోకి వెళితే ఆనాటి కేంద్ర మంత్రి, తన తండ్రి కాకా వెంకటస్వామి ప్రధానిని ఒప్పించి సింగరేణికి రూ.10 వేల కోట్లు– సహకారం అందించారని గుర్తు చేశారు. ఇవాళ సింగరేణి లాభాల్లో ఉందంటే దానికి కారణం కాక వెంకటస్వామి అని అన్నారు. సింగరేణి అభివృద్ధి కోసం కాకా వెంకటస్వామి నుంచి తన కుమారుడు, ఎంపీ గడ్డం వంశీ కృష్ణ వరకు కృషి చేస్తున్నారని చెప్పారు. తాను పెద్దపల్లి ఎంపీగా ఉన్న కాలంలో రామగుండం ఫెర్టిలైజర్ కంపెనీ మూతపడితే.. దానిని తెరిపించడం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రూ.6 వేల కోట్ల ఆర్థిక సహాయం అందేలా చూశానని గుర్తు చేశారు.

# వనదేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే నాగరాజు



**జై భీమ్ న్యూస్ ములుగు**



మేడారం కీర్తిని ప్రపంచానికి చాటేలా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో సమ్మక్క-సారలమ్మల వైభవం తరతరాలకు నిలిచిపోయేలా అభివృధి.. శాశ్వత అభివృద్ధి పనులకు శంకుస్థాపన, అమ్మవార్ల గద్దెల ప్రాంగణ డిజైన్ల సమీక్ష సమావేశం.. ములుగు జిల్లాకు విచ్చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాగరాజు. ములుగు జిల్లా ఎస్.ఎస్ తాడ్వాయి మండలం పరిధిలోని మేడారం శ్రీ సమ్మక్క సారక్క తల్లి దేవాలయాల అభివృద్ధి కోసం శంకుస్థాపన కోసం మేడారం అభివృద్ధికి సంబంధించి మాస్టర్ ప్లాన్ పై చర్చించే కార్యక్రమానికి విచ్చేసిన గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డిలి నీ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్ నాగరాజు. తొలుత ఎంపీలు, సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులతో కలిసి వనదేవతలు శ్రీ మేడారం సమ్మక్క సారక్క తల్లుల గద్దెలను దర్శించుకొని అమ్మవారి ఆశీర్వాదం పొందగా మంత్రి సీతక్క మరియు పూజారుల బృందం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి వనదేవతలను దర్శించుకుని అమ్మవార్లకు పూలమాలలు, బెల్లం (బంగారం) సమర్పించి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. తదనంతరం మేడారం శ్రీ సమ్మక్క సారక్క శాశ్వత అభివృద్ధి పనులకు శంకుస్థాపన, అమ్మవార్ల గద్దెల ప్రాంగణ డిజైన్ల సమీక్ష సమావేశం మంత్రులు ఎంపీలు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో పోషణ లోపం ఉండకూడదు..జిల్లా సంక్షేమ అధికారి జే. జయంతి

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

చిన్న పిల్లల్లో (6 సంవత్సరాల లోపు) ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండకూడదని జిల్లా సంక్షేమ అధికారి జే. జయంతి అన్నారు. పోషణ మాసం, స్వస్త నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా ఆత్మకూర్ మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జయంతి హాజరై పీ.హెచ్.సి పరిధి లోని అంగన్వాడీ కేంద్రాల పోషకాహార లోపం ఉన్న పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేపించారు. ఈ కార్యక్రమం లో ఆత్మకూర్ పీ.హెచ్. సి మెడికల్ ఆఫీసర్ స్వాతి, హెల్త్ సూపర్వైసర్ రాజ్యలక్ష్మి పిల్లలుకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు, ఈ కార్యక్రమం లో పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సుమలత, ఐ.సి.డి.ఎస్ సూపర్వైసర్ ఉమాదేవి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# త్వరలోనే నోటిఫికేషన్ విడుదల

**స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల ఖరారుకు కలెక్టర్ల ముమ్మర కసరత్తు**
**సర్కారుకు సీల్డ్ కవర్‌లో అందజేత**
**పరిశీలించి జీఓ ఇవ్వనున్న ప్రభుత్వం.. ఆ తర్వాత నోటిఫికేషన్!**
**రిజర్వేషన్లకు 6 రకాల నివేదికలిచ్చిన కమిషన్.. దాని ప్రకారమే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నాలుగు రోజుల్లోనే నోటిఫికేషన్ విడుదల చేయనుందా? మంగళవారం సాయంత్రానికే రిజర్వేషన్లు ఖరారు కానున్నాయా? అంటే విశ్వసనీయ వర్గాలు అవుననే అంటున్నాయి. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఇప్పటికే మొదలైన రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ మంగళవారం సాయంత్రానికి పూర్తి కానున్నట్లు తెలిసింది. ఆ వివరాలన్నీ ప్రభుత్వానికి సీల్డ్ కవర్లో అందనున్నాయి. వాటిని పరిశీలించిన అనంతరం నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు జిల్లాల కలెక్టర్లకు తెలిపాయి. రిజర్వేషన్ల ఖరారు పూర్తయిన తర్వాత.. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్తున్నామని తెలిపేలా సర్కారు ప్రత్యేక ఉత్తర్వులు విడుదల చేయనుంది. ఆ తర్వాత నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు సమాచారం. కాగా, ఈ నెల 30లోగా స్థానిక ఎన్నికలను నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో ఆమోదించి, పంపిన బిల్లులపై కేంద్రం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అందుకే ఎన్నికల నిర్వహణ ఆలస్యమైందని, తాజాగా ప్రత్యేక జీవోతో ఎన్నికలకు వెళ్తున్నామని, అందుకు కొంత సమయం కావాలంటూ ప్రభుత్వం హైకోర్టును కోరనున్నట్లు తెలిసింది. మరోవైపు స్థానిక ఎన్నికల అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం.

**కమిషన్ నివేదిక ప్రకారమే రిజర్వేషన్లు..**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. గ్రామాల్లో వార్డు సభ్యులు, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జడ్పీ చైర్‌పర్సన్.. ఇలా 6 ర కాల నివేదికలను కమిషన్ తయారు చేసింది. ఆయా పదవుల్లో బీసీలకు కేటాయించాల్సిన రిజర్వేషన్ల వివరాలను పేర్కొంది. గ్రామాల్లో వార్డు సభ్యులు, సర్పంచ్‌లకు ఎంత మేర రిజర్వేషన్ కేటాయించాలి? వార్డుల్లో ఎంతమంది బీసీలు ఉన్నారు? ఒకవేళ బీసీలకు సర్పంచ్ పోస్టును ఇవ్వాలంటే గ్రామం మొత్తం మీద బీసీలు ఎందరు ఉన్నారనే అంశాలను పరిగణనలోకి తీసుకుంది. మండల స్థాయి పోస్టులైన ఎంపీటీసీ, ఎంపీపీలకూ ఇదే విధానాన్ని వర్తింపజేయనున్నారు. ఇక జడ్పీటీసీ సభ్యులు, జడ్పీ చైర్మన్‌ల అంశంలోనూ రాష్ట్రస్థాయిలో ఉన్న వివరాలను పరిగణనలోకి తీసుకుంది. దీని ప్రకారమే ప్రస్తుతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. ఎస్సీలకు 2011 జనాభా లెక్కల ప్రకారం, బీసీలకు 2024 కుల సర్వే ఆధారంగా రిజర్వేషన్లను కేటాయించనున్నారు. అలాగే వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు సర్పంచ్, ఎంపీటీసీల రిజర్వేషన్లను ఆర్డీవోలు ఎంపీపీ, జడ్పీటీసీలకు జిల్లా కలెక్టర్లు జడ్పీ చైర్మన్ల రిజర్వేషన్లను పంచాయతీరాజ్ శాఖ కమిషనర్లు ఖరారు చేయనున్నారు.

**సీల్డ్ కవర్లో రిజర్వేషన్లు..**

స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల వ్యవహారంపై సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఆయా జిల్లాల కలెక్టర్ కార్యాలయాల్లో ముమ్మర కసరత్తు జరిగింది. ప్రత్యేక కమిషన్ నివేదికలతో పాటు ఆయా జిల్లాలు, గ్రామాల వారీగా ఉన్న జనాభా వివరాలను ప్రభుత్వం కలెక్టర్లకు అందించింది. ఆ వివరాల ప్రకారమే వార్డు సభ్యుల నుంచి జడ్పీ ఛైర్‌పర్సన్ వరకు రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేస్తున్నారు. 12,760 గ్రామపంచాయతీలు, 1,12,534 వార్డులు, 5,763 ఎంపీటీసీలు, 565 ఎంపీపీలు, 565 జడ్పీటీసీలు, 31 జడ్పీ ఛైర్‌పర్సన్ స్థానాలకు ఖరారు చేసిన రిజర్వేషన్ల వివరాలను సీల్డ్ కవర్‌లో ఉంచి మంగళవారం సాయంత్రానికి కలెక్టర్లు ప్రభుత్వానికి అందించనున్నారు..



## మహా జాతరకు కేంద్ర ప్రభుత్వం జాతీయ గుర్తింపు ఇవ్వడమే కాకుండా తగినన్ని నిధులు విడుదల చేయాలి : సీ.ఎం, ఏ.రేవంత్ రెడ్డి







జై భీమ్ న్యూస్ ములుగు

ఆసియాలోనే అతిపెద్ద ఆదివాసీ.. మేడారం జాతరకు జాతీయ పండుగ గుర్తింపు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కుంభమేళా స్థాయిలో జరిగే ఈ మహాజాతరకు జాతీయ గుర్తింపునివ్వడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం తగినన్ని నిధులను విడుదల చేయాలని కోరారు. వచ్చే ఏడాది ప్రారంభంలో శ్రీ సమ్మక్క – సారలమ్మ జాతర ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణ శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికపై మేడారంలో ఉన్నతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. అనంతరం జరిగిన సభలో సమ్మక్క, సారలమ్మ గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణ ప్రణాళిక నమూనాను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభలో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ.. "సమ్మక్క సారలమ్మ గద్దెలు, ప్రాంగణ పునర్నిర్మాణం చేపట్టే అవకాశం దక్కడంతో నా జన్మ ధన్యమైంది. ఇది బాధ్యతతో కూడిన భావోద్వేగం. ప్రజా జీవితంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతిసారీ సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదాలు తీసుకుంటున్నా. గతంలో పాలకులు ఆలయ అభివృద్ధిపై వివక్ష ప్రదర్శించారు. ఆలయ అభివృద్ధికి ప్రతి సందర్భంలోనూ ఆనాటి పాలకులకు విజ్ఞప్తి చేస్తూ వచ్చాను. వారేదో దాన, ధర్మమిచ్చినట్టుగా తాత్కాలిక పనులతో సరిపెట్టారు. తాను ఇక్కడి నుంచే పాదయాత్ర బయలుదేరా. ఆదివాసీలే ఈ దేశానికి మూల వాసులు. దొరల పాలనను అంతం చేసి ప్రజా పాలనకు ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టాం. ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం ప్రణాళిక అందించింది. బడుగు బలహీన వర్గాలకు ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించినప్పుడు సరిపోవని ఆదివాసీ, గిరిజన ప్రాంత వాసులు చెప్పినప్పుడు ఐటీడీఏ ప్రాంతాల్లో వారికి అదనంగా ఇండ్లు ఇచ్చాం. ప్రభుత్వం అమలు చేసే ఏ కార్యక్రమమైనా ఆదివాసీలకు ఇవ్వాల్సిన వాటా, కోటా ఇవ్వాల్సిందే. దశాబ్దాలుగా వారికి అన్యాయం జరిగింది. వాటన్నింటినీ సరిదిద్దాలని ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. గద్దెలు, ప్రాంగణ అభివృద్ధి నిర్మాణం జీవితంలో వచ్చిన గొప్ప, అరుదైన అవకాశం. సమ్మక్క, సారలమ్మ గద్దెల పునర్నిర్మాణ కార్యక్రమం చేపట్టడంతో జన్మ ధన్యమైంది. వాటి నిర్మాణంలో నిధుల సమస్య ఉండదు. ఆలయ ప్రాంగణ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ప్రభుత్వం పూర్తి చేస్తుంది. ఆదివాసీ, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకునే ప్రణాళిక ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఇందులో వారిని భాగస్వాములను చేస్తున్నాం. సిమెంట్ కన్నా రాతి కట్టడాలతో నిర్మాణాలు చేపడితే వేల ఏండ్లు ఉంటుంది. గొప్ప నగిశీలు, రాతి కట్టడాలతో రాబోయే తరాలకు ఆదర్శంగా ఉండాలని ప్రణాళికలు వేశాం. ఈ గొప్ప కార్యక్రమంలో మీరంతా భాగస్వాములు కావాలి. ఆదివాసీ సోదరుల కోరిక మేరకు ఈ ప్రణాళిక తీసుకొచ్చాం. వచ్చే జాతర నాటికి కార్యక్రమాలు పూర్తి కావాలంటే రాత్రింబవళ్లు ఇక్కడ పనులు జరగాలి. ఆలయ అభివృద్ధితో పాటు జంపన్న వాగు నిర్మాణం, రహదారుల నిర్మాణాలపైన కూడా సలహాలు, సూచనలు తీసుకుంటాం. రాబోయే వంద రోజులు ప్రతి వారం జిల్లా ఇంచార్జ్ మంత్రి ఇక్కడికి వచ్చి పనులను పర్యవేక్షించాలి. నిష్టతో స్వామి అయ్యప్ప మాల వేసుకున్న తీరుగా సమ్మక్క సారలమ్మ మాల ధరించిన రీతిలో పనులను పర్యవేక్షించాలి. పనులు పూర్తయిన తర్వాత మళ్లీ ఇక్కడ పర్యటిస్తా. మేడారం జాతరను ఈసారి అత్యంత అద్భుతంగా చేసుకుందాం. ఈ ఆదివాసీ కుంభమేళాను జాతీయ పండుగగా గుర్తించాలని కోరుతున్నాం. కుంభమేళాకు వేల కోట్ల నిధులు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం మేడారం జాతరకు కూడా నిధులను మంజూరు చేయాలి. అందరం కలిసి ఒక మంచి సంకల్పంతో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయ్యే వరకు కష్టపడి పనిచేద్దాం.." అని పిలుపునిచ్చారు. ఈ సభలో మంత్రులు కొండా సురేఖ , పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ధనసరి అనసూయ సీతక్క , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సలహాదారు వేం నరేందర్ రెడ్డి , తెలంగాణలోని గిరిజన ప్రాంత ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఆదివాసీ ప్రతినిధులు, గిరిజనులు పాల్గొన్నారు.

## ఫుట్ బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యను అభినందించిన సీ.ఎం రేవంత్ రెడ్డి

జై భీమ్ న్యూస్ హైదరాబాద్

అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో విశేష ప్రతిభ కనబరుస్తున్న తెలంగాణ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఇటీవల అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య నుంచి ఉత్తమ క్రీడాకారిణి అవార్డు అందుకున్న సౌమ్య ముఖ్యమంత్రి ని జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి , తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి తో పాటు అధికారులు, తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మహమ్మద్ అలీ రఫాత్ , ప్రధాన కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.



## జై భీమ్ కథనంకి స్పందన

**మిషన్ భగీరథ కార్యాలయంలో సమాచార అధికారి బోర్డు ఏర్పాటు**







వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్

సమాచారం ప్రతి పౌరుని హక్కు – పారదర్శకత ప్రజాస్వామ్యానికి మూలస్తంభం అన్న ఆలోచనతో ఎట్టకేలకు వరంగల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయం వద్ద సమాచార అధికారి బోర్డు ఏర్పాటు చేయబడింది. ఇటీవలి నెలలుగా ప్రజలు, సామాజిక సంఘాలు, జర్నలిస్టులు పలుమార్లు కోరిన ఈ బోర్డు అమలు, పారదర్శక పరిపాలన వైపు ఒక ముందడుగుగా భావిస్తున్నారు. ఇంతకాలం సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ప్రకారం దరఖాస్తు చేసిన ప్రజలకు ఏ అధికారి వద్దకు వెళ్లాలో స్పష్టత లేక ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇప్పుడు ఏర్పాటు చేసిన బోర్డు ద్వారా సమాచార అధికారి పేరు, హోదా, మొబైల్ నంబర్, కార్యాలయ సమయాలు సులభంగా తెలిసేలా ప్రజా ప్రదర్శనలో ఉంచారు. దీని ద్వారా ప్రజలకు తక్షణ సౌలభ్యం లభించనుంది. ప్రజా సంఘాలు మాట్లాడుతూ – సమాచారం పొందడంలో ఆటంకాలు తొలగిపోతాయి. ఇది డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ చెప్పిన సమాన హక్కుల భావనను ముందుకు తీసుకెళ్తుంది అని వ్యాఖ్యానించాయి.

**అధికారుల మాటల్లో...**

మిషన్ భగీరథ విభాగం అధికారులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కింద ప్రతి పౌరుడు తక్షణ సమాధానం పొందేలా చర్యలు కొనసాగిస్తాం. బోర్డు ఏర్పాటు ప్రారంభం మాత్రమే, ఇంకా పారదర్శక విధానాలు అమలు చేస్తాం అని తెలిపారు.

## రాబోయే ఎన్నికల్లో కమలాపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా

**వొడితల ప్రణవ్ ధీమా వ్యక్తం**





హుజురాబాద్ (కమలాపూర్) జై భీమ్ న్యూస్

కమలాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా జనం చేరిక జరిగింది. వివిధ గ్రామాలకు చెందిన కుల సంఘాల నాయకులు, ఇతర రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు కలిపి దాదాపు 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ కొత్తగా చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతం పలికారు. తరువాత మాట్లాడిన ఆయన, ప్రజలు ఈరోజు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోంది. ఈ కార్యక్రమాలు ప్రజల మనసు గెలుచుకున్నాయి. కమలాపూర్ గడ్డలో కూడా ప్రజలు ఏకగ్రీవంగా కాంగ్రెస్‌ను ఆశీర్వదించబోతున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం. అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు, యువజన సంఘాలు తమ ప్రసంగంలో ప్రజా సమస్యలను పరిష్కరించగలిగేది కేవలం కాంగ్రెస్ మాత్రమే అని నమ్మి పార్టీకి చేరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కొత్తగా చేరిన వారికి అభినందనలు తెలిపారు.

# షాదీ ముబారక్ - కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య.





**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ అంబేద్కర్ భవనంలో సోమవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి - షాదీ ముబారక్, సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు నాయని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగ 135 మంది లబ్ధిదారులకు రూ.1,35,15,600 విలువైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. 128 మంది లబ్ధిదారులకు రూ.43,28,000 విలువైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందజేశారు. 262 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎం.పీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి%-%సంక్షేమ పథకాలను రెండు కళ్లుగా ముందుకు నడిపిస్తోందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై వడ్డీలు కడుతనే, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరంతరంగా అమలు చేస్తోందని వస్పష్టం చేశారు. కాంగ్రెస్ నిజమైన పేదల ప్రభుత్వం అని, బడుగు%-%బలహీన వర్గాలకు అండగా ఉంటూ అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కవచంగా నిలుస్తోందని డా. కడియం కావ్య తెలిపారు. కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని స్పష్టం చేశారు. వరంగల్‌లో గత ఇరువై ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, కాంగ్రెస్ పాలనలో ఒక్కొక్కటిగా పూర్తి అవుతున్నాయని ఎం.పీ పేర్కొన్నారు. ప్రజల నమ్మకానికి తగిన విధంగా అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సమతౌల్యంగా ముందుకు సాగడం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎం.పీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ముంపు సమస్యను పరిష్కరించండి





**నాలాలను విస్తరించాలంటూ విజ్ఞప్తులు**
**హైడ్రా ప్రజావాణికి 49 ఫిర్యాదులు**

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

భారీ వర్షాలు కురుస్తున్న వేళ హైడ్రా ప్రజావాణికి నాలాల ఆక్రమణలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. నాలాలు ఆక్రమణలకు గురై వరద నీరు సాఫీగా సాగక తమ నివాస ప్రాంతాలు నీట మునుగుతున్నాయని పలువురు మంగళవారం హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. చెరువులను అనుసంధానం చేస్తూ సాగే నాలాలు కబ్జాలకు గురి అవ్వడంతో పై నుంచి వచ్చిన వరద నేరుగా చెరువుకు వెళ్లకుండా.. కాలనీలను ముంచెత్తుతోందని పలువురు ఫిర్యాదు చేశారు. ఇలా మంగళవారం హైడ్రా ప్రజావాణికి మొత్తం 49 ఫిర్యాదులు వస్తే.. ఇందులో 30కి పైగా నాలా ఆక్రమణలు, వరద ముంపునకు సంబంధించినవి ఉన్నాయి. చెరువుల తూములు మూసేయడంతో పైన ఉన్న కాలనీలు నీట మునుగుతున్నాయని పలువురు ఫిర్యాదులు చేశారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ విలేజ్‌లో బందంకొమ్ము చెరువు నాలాను డైవర్ట్ చేయడం వల్ల వరద సాఫీగా సాగక దాదాపు 8 కాలనీలు వరదతో ఇబ్బందులు పడుతున్నాయని స్థానికులు పెద్దమొత్తంలో వచ్చి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ పరిశీలించి.. పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు. కొన్ని చోట్లకు తాను వచ్చి పరిశీలిస్తామని ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చారు.

**ఫిర్యాదులు ఇలా..**

యూసుఫ్‌గూడ వద్ద ఉన్న కృష్ణ నగర్‌లో మురుగు, వరద నీరు ముంచెత్తుతోందని.. ఏమాత్రం వర్షం పడినా ఇంట్లోంచి బయటకు రాలేకపోతున్నామని అక్కడి నివాసితులు ఫిర్యాదు చేశారు. నాలాల్లో పేరుకుపోయిన పూడికను తొలగించిన చోట ప్రవాహం బాగున్నా.. మొత్తం క్లీన్ చేయకపోవడంతో సమస్యతలెత్తుతోందని.. నాలాను విస్తరించాలని అక్కడి నివాసితుల హైడ్రాకు విజ్ఞప్తి చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ వద్ద ఉన్న మయూరీనగర్‌లో వరద నీరు పోయే నాలాను అబ్బులు అనే వ్యక్తి ఆక్రమించి నిర్మించడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని నివాసితులు ఫిర్యాదు చేశారు. నాలాను ఆక్రమించి కంపౌండ్ వాల్ నిర్మించడంతో నీరు సరిగా వెళ్లకపోవడం, కాలనీలో నీరు నిలిచిపోవడంతో నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. కూకట్పల్లి మాధవి నగర్లో ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాన్ని బయటి వ్యక్తులు వచ్చి కాజేయాలని చూస్తున్నారని.. వేరే దగ్గరి డాక్యుమెంట్‌తో ఇక్కడి స్థలాన్ని కొట్టేయాలనుకుంటున్నారని మాధవినగర్ వెల్ఫేర్ సొసైటీ వాళ్లు హైడ్రాకు పిర్యాదు చేశారు. 6 ఎకరాల మేర ఉన్న ఈ లేఔట్‌లో 500 ల కుంటుంబాలు నివసిస్తున్నాయని.. తమకు వినియోగించుకునే అవకాశం కల్పించాలని నివాసితులు కోరారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం తట్టి అన్నారం విలేజ్ మీదుగా చిన్న కాలువ వెళ్తోంది. ఈ నాలాకు అడ్డంగా ప్రహరీ నిర్మించడంతో వరద నీరు నిలిచిపోతోందని.. తమ ఇంజినీరింగ్ కళాశాలకు వచ్చే విద్యార్థులు రాలేని పరిస్థితి ఉందని శ్రేయస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఫిర్యాదుచేసింది. దీనిపై స్థానిక మున్సిపల్, ఇరిగేషన్ అధికారులకు కూడా ఫిర్యాదు చేశామని అయినా ప్రయోజనం లేదని వాపోయారు. రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండలం సాహేబ్‌నగర్‌ఖలాన్ పరిసర ప్రాంతాల్లోని కాలనీలు నాగార్జున సాగర్ రోడ్డు పరిసరాల నుంచి వచ్చేవరదతో నీట మునుగుతున్నాయని.. కప్పల చెరువు పూర్తి స్థాయిలో నిండి పైన ఉన్న కాలనీలు కూడా నీట మునుగుతున్నాయని పలువురు వాపోయారు. సాగర్ కాంప్లెక్స్ పేరిట మూడు దశల్లో నిర్మించిన నివాసాలు హరిహరపురంతో పాటు పలు కాలనీలకు వరద ముప్పు తప్పించాలని హైడ్రాకు ఫిర్యాదు చేశారు.

# మిషన్ భగీరథతో 42వేల కోట్లు వృధా



**ఒక్క ఇంటికీ నీరు ఇచ్చిన దాఖలాలు లేవు**
**రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన కెసిఆర్ ప్రభుత్వం**
**మంత్రి వివేక వెంకటస్వామి విమర్శలు**

**మంచిర్యాల,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్):**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకం అట్టర్ ఫ్లాప్ అని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. 42 వేల కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చి ఒక్క ఇంటికి చుక్క తాగు నీరు అందించలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరుతో వేల కోట్ల ప్రజా ధనాన్ని దోచుకుందని విమర్శించారు. మందమర్రి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 82 మంది లబ్ధిదారులకు మంగళవారం కల్యాణలక్ష్మి, షాది ముభారక్ చెక్కులను మంత్రి వివేక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అక్రమ కేసులు, అక్రమ అరెస్ట్‌లతో కేసీఆర్ రాచరిక పాలన సాగించాడని విమర్శించారు. పదేండ్లలో రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో ముంచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8లక్షల కోట్ల అప్పుకు నెలకు రూ.5 వేల కోట్ల వడ్డీ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. కేసీఆర్ తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో కేవలం బీఆర్ఎస్ లీడర్లకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశానని తెలిపారు. 9 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 17 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల ఆక్షన్‌లో పాల్గొనకుండా చేసిందని.. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఉద్యోగాలు కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మందమర్రి ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా ఉండేవని.. తానొచ్చాక 50 కోట్ల రూపాయల తో అభివృద్ధి చేపట్టానని తెలిపారు. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం పెద్ద పెద్ద కట్టడాలు నిర్మించిందని ఆరోపించారు. అమృత్ స్కీంతో మందమర్రి ప్రజలకు శాశ్వత మంచినీటి సౌకర్యం కలుగుతుందని చెప్పారు.



# ర్యాగింగ్ భూతానికి ఇంజనీరింగ్ విద్యార్థి బలి

**కొండూ బానేష్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యవర్గ సభ్యులు**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ పట్టణం వేణు నగర్‌కు చెందిన సాయి తేజ (బీటెక్ ఫస్ట్ ఇయర్) ర్యాగింగ్ భూతానికి బలైన ఘటన తీవ్ర కలకలం రేపింది. సాయి తేజ హైదరాబాద్ మేడిపల్లిలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతు న్నాడు. అయితే సీనియర్లు, స్థానిక యువకులు కలిసి సాయి తేజను శారీరకంగా వేధించడంతో పాటు, ఒక బార్‌కు తీసుకెళ్లి రూ.15 వేల బిల్లు చెల్లించాలని ఒత్తిడి చేసినట్లు సమాచారం. ఈ ఘటనతో తీవ్ర మనోవేదనకు గురైన సాయి తేజ, తన తండ్రికి వీడియో పంపి, అనంతరం హాస్టల్ గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

**ఇలాంటి వారి పై కఠిన చర్యలు అవసరం - కొండు బానేష్**

ఈ ఘటనపై తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండు బానే ష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ %-% నిందితులు ఎవరైనా, ఎంతటి వారైనా చట్టపరమైన కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. గిరిజన విద్యార్థులు ఇప్పుడిప్పుడే విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో ముందుకు సాగుతున్న సమయంలో ఇలాంటి సంఘటనలు జరగడం చాలా దారుణం. ఇలాంటి ఘటనలతో గిరిజన విద్యార్థులు భయాందోళనకు గురై చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉంది. ర్యాగింగ్ నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి అని పేర్కొన్నారు. అలాగే ఆయన ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి - బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, బాధిత కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కెసిఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

**లక్షల కోట్లు అప్పులు చేసి ఆగంచేసారు**
**మండిపడ్డ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క**



**ఖమ్మం,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానంచెప్పడం లదన్నరు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబం చేతిలో పదేండ్లు తెలంగాణ బందీ అయ్యిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు 11 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని, గత పాలకులు చేసిన 26 వేల కోట్ల అప్పుకు 11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తగ్గించామని డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం క్యాబినెట్ పనిచేస్తున్న తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు.ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జిల్లా నాయకులే కాదు.. ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరడానికి వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని, వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు- పెట్టారని మండిపడ్డారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిశామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసినా పన్ను చెల్లిస్తున్నారని, ఆ పన్నులతోనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేస్తే గత పాలకులు ఉద్యోగులకు సంబంధించిన రూ.15 వేల కోట్ల బకాయిలు చెల్లించలేదని వెల్లడించారు. తమప్రభుత్వం రాగానే నెలకు రూ.700 కోట్ల చొప్పున ఉద్యోగుల బకాయిలు చెల్లించుకుంటూ వస్తున్నామని వివరించారు. పదేండ్లలో రాష్ట్రంలో ఒక బడి, రోడ్డు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రజలకు దక్కలేదన్నారు. గోదావరిపై లక్ష కోట్లు- అప్పు తెచ్చి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని వివరించారు.

# ఆస్పత్రి బకెట్‌లో నవజాత శిశువు

**ఒంగోలు,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్):**

ప్రకాశం జిల్లా గిద్దలూరులో అమానవీయ ఘటన చోటు-చేసుకుంది. అప్పుడే పుట్టిన శిశువును బకెట్‌లో పెట్టి బాలింత వెళ్లిపోయింది. ప్రసవం కోసం సోమవారం అర్ధరాత్రి గిద్దలూరులోని ఓ ప్రైవేటు- ఆస్పత్రికి గర్భిణి వచ్చింది. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ఆస్పత్రిలోని వాష్‌రూమ్ వద్ద ఆమెకు ప్రసవం అయింది. పుట్టిన మగశిశువును అక్కడే ఉన్న ఓ బకెట్‌లో వదిలి వెళ్లిపోయింది. తర్వాత శిశువు ఏడుపు వినిపించడంతో ఆస్పత్రి సిబ్బంది అక్కడికి చేరుకుని పరిశీలించారు. శిశువును మరో ప్రైవేటు- ఆస్పత్రికి తరలించిన సిబ్బది.. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# గతప్రభుత్వ అక్రమ కేసుల పరిష్కారం

**చర్యలు తీసుకుంటున్నామన్న హోంమంత్రి**

**అమరావతి,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్):**

ఉద్యోగులు, ఉపాధ్యాయులు సహా అంగన్వాడీలు, ఆశావర్కర్లు తదితరులపై గత వైకాపా ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులను త్వరగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని హోంమంత్రి అనిత అన్నారు. పోలీసు, లా డిపార్టుమెంట్‌తో సమన్వయం చేసుకుంటూ కేసుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. సీపీఎస్ రద్దు కోరుతూ టీచర్లు ఆందోళనకు దిగితే 149 కేసులు పెట్టారని.. ఇప్పటి వరకు 80 శాతం కేసులను ఎత్తివేశామన్నారు. మిగిలినవాటినీ త్వరలో తొలగిస్తామన్నారు. 2019-24 మధ్య కాలంలో తప్పుడు క్రిమినల్ కేసుల పరిష్కారంపై శాసనమండలిలో ప్రశ్నోత్తరాల్లో జనసేన ఎమ్మెల్సీ నాగబాబు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వం చాలా మందిపై అక్రమ కేసులు పెట్టిందని మంత్రి అన్నారు. అమరావతి రైతులు రాజధానిని కోరుకుంటే వందలాది మందిపై కేసులు పెట్టారన్నారు. గత ప్రభుత్వం తనపైనా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ- కేసులు పెడితే కడప కోర్టుకు హాజరైనట్లు తెలిపారు. చీకటి జీవోలు తెచ్చే సంస్కృతి కూటమి ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. రికార్డులు, లా ప్రకారం కేసుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. అయితే మంత్రి అనిత సమాధానంపై వైసిపి భ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు సభనుంచి వాకౌట్ చేశారు.

# మహిళా మంత్రుల డ్రెస్ కోడ్

**నవరాత్రులకు అనుగుణంగా వస్త్రధారణ**

**ఎర్రచీరలతో దర్శనమిచ్చిన అనిత తదితరులు**





**అమరావతి,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్):**

అసెంబ్లీ, శాసన మండలిలో కూటమి మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు డ్రెస్ కోడ్ పాటిస్తున్నారు. దేవీ నవరాత్రులు సందర్భంగా కూటమి మహిళా నేతలు ఎర్ర దుస్తుల్లో అసెంబ్లీకి వచ్చారు. నవరాత్రుల సందర్భంగా రోజుకో కలర్ కోడ్ డ్రెస్‌తో అసెంబ్లీ కి రావాలని మహిళా సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో గాయత్రీదేవి అలంకారం సందర్భంగా రెడ్ కలర్ కోడ్ దుస్తుల్లో కూటమి పార్టీల మహిళ సభ్యులు సభకు వచ్చారు. దయం దుర్గమ్మ గుడికి వెళ్లిన కూటమి మహిళా నేతలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. మన సంస్కృతి సంప్రదాయాలు గురించి మంచి సందేశం వెళ్లాలనే డ్రెస్ కోడ్ పాటిస్తున్నామని చెప్పారు. అందరు గాయత్రీ దేవి అలంకారానికి అనుగుణంగా రెడీ శారీస్‌తో వచ్చినట్లు- తెలిపారు. రాష్ట్రాన్ని చల్లగా చూడాలని దుర్గమ్మను వేడుకున్నామన్నారు. దుర్గా నవరాత్రులు ఎంతో వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎవరికీ ఎలాంటి లోటు- లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. అందరికి నవరాత్రి ఉత్సవాలు శుభాకాంక్షలు తెలిపారు మంత్రి. కాగా.. ఎర్ర దుస్తుల్లో అసెంబ్లీకి వచ్చిన మహిళా ఎమ్మెల్యేలు అసెంబ్లీ ఆవరణలో గ్రూప్ ఫోటో, విజువల్ తీయించుకున్నారు.

# జిఎస్టీ అమలను పర్యవేక్షిస్తున్నాం

**అమలు చేయని వారి వివరాలు ఆరా**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్):**

జీఎస్‌టీ- సంస్కరణలు అమల్లోకి రావడంతో నిత్యావసరాల నుంచి కార్ల వరకు పన్నుల భారం తగ్గి, కొనుగోలుదార్లకు భారీగా సొమ్ము ఆదా కానుంది. జీఎస్టీ 2.0 అమల్లోకి వచ్చినప్పటికీ కొన్ని ఈ-కామర్స్ వేదికలు ఆ ప్రయోజనాలను బదిలీ చేయడం లేదంటూ ఫిర్యాదులు వస్తున్నాయి. వీటిపై కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పందించాయి. ఈ ఫిర్యాదులపై ఆరా తీస్తున్నట్లు- వెల్లడించాయి. ధరల మార్పును పర్యవేక్షిస్తున్నట్లు వెల్డించింది. ఈ ఫిర్యాదులపై ఇప్పుడే స్పందించలేం. సెప్టెంబర్ 30లోగా క్షేత్రస్థాయిలో జీఎస్టీ అమలుపై నివేదిక అందనుందని పేర్కొన్నాయి. జీఎస్టీ 2.0 సోమవారం నుంచి అమల్లోకి వచ్చింది. దాంతో కిరాణా సరకులపై కుటుంబ ఖర్చులు 13శాతం తగ్గనుండగా, ఒక చిన్న కారు కొనుగోలు చేస్తే దాదాపు రూ.70,000 వరకు ఆదా కానుంది. ప్రభుత్వ అంచనాల ప్రకారం.. స్టేషనరీ, దుస్తులు, పాదరక్షలు, ఔషధాలపై ఖర్చులు 7-12శాతంతగ్గనున్నాయి. వ్యక్తిగత ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై ఉన్న 18శాతం పన్నును తొలగించడంతో.. ఈ మేరకు ఆదా కానుంది. మొత్తం 375 రకాల వస్తువులపై జీఎస్‌టీ- రేట్లు- తగ్గాయి.

# తల్లికి వందనపై మండలిలో వాడీవేడి చర్చ

**కొందరికే ఇస్తూ..అబద్దాలుచెబుతున్నారు**

**సర్కార్ తీరుపై మండిపడ్డ విపక్షనేత బొత్స**

**అందరికీ ఇస్తున్నామని..ఫీజు బకాయిలపై చర్చకు సిద్ధం**

**మండలిలో విపక్ష సభ్యుల ప్రశ్నలకు లోకేష్ సమాధానం**

**హోంమంత్రి అనిత వ్యాఖ్యలకు నిరసనగా వైకాపా వాకౌట్**

**అమరావతి,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్):**

తల్లికి వందనం పథకంపై వైసీపీ ఎమ్మెల్సీలకు మంత్రి నారా లోకేష్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. మంగళవారం శాసనమండలి సమావేశాల ప్రశ్నోత్తరాల్లో భాగంగా తల్లికి వందనం లబ్ధిదారులు ఎంతమంది అంటూ శాసనమండలిలో వైసీపీ సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. అమ్మఒడి రాలేదు తల్లికి వందనం వస్తోందంటూ వైసీపీ ఎమ్మెల్సీలకు మంత్రి కౌంటర్ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో అమ్మఒడి పేరిట కొందరికే పథకాన్ని పరిమితం చేశారని విమర్శించారు. తల్లికి వందనం కింద కూటమి ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ రూ.15వేలు ఇస్తోందని లోకేశ్ వివరించారు. పారిశుద్ధ్య కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్ వాడీ వర్కర్లకు తల్లికి వందనం వర్తించట్లేదని మండలి చైర్మన్ అడిగారు. అందరికీ వర్తించేలా జీవో లేదా మెమో ఉందా అని మంత్రిని ప్రశ్నించారు. దీనిపై మంత్రి మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులకు తల్లికి వందనం వర్తించేలా జీవో ఉందంటూ జీవోలోని అంశాన్ని ఛైర్మన్‌కు చదివి వినించారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు తమకూ వర్తింపచేయాలనే వినతి ప్రభుత్వ పరిశీలనలో ఉందని.. చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఇకపోతే ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంత్రిగా అన్ని అంశాలు చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. వైకాపా హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టిందిగాక.. మాపై విమర్శలా? అని వైకాపా సభ్యులను లోకేశ్ నిలదీశారు. గత ప్రభుత్వ పాలనలో ఏ ఏడాది ఎంత బకాయి పెట్టారో అందరికీ తెలుసన్నారు. సభలో తాను పరుష వ్యాఖ్యలు చేసినట్లు- బొత్స చేసిన విమర్శలు అవాస్తవమన్నారు. అలా తాను ఏం మాట్లాడానో చెప్పాలన్నారు. బొత్స సీనియార్టీని గౌరవిస్తానని.. తప్పుడు ప్రచారం చేయొద్దని లోకేశ్ హితవు పలికారు. శాసనసభ సమావేశాలకు దూరంగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ... శాసన మండలిలో మాత్రం ప్రభుత్వాన్ని నిలదీస్తోంది.. దీంతో, మండలిలో కూటమి వర్సెస్ వైసీపీగా మారింది పరిస్థితి.. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నాం అన్నారు.. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు రావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. సమాజంలో మార్పు రావాలంటే నైతిక విలువలు పెంపొందాలి అన్నారు.. ప్రభుత్వం చాగంటి కోటేశ్వరరావు సలహాదారుగా పెట్టుకున్నాం.. ఆయన రాసిన పుస్తకాలు ముద్రించి విద్యార్థులకు అందిస్తున్నాం.. ఆయన ఒక్క రూపాయి జీతం, ఇతర సౌకర్యాలు ఏమీ తీసుకోకుండా పనిచేస్తున్నారని వెల్లడించారు.. ఎస్సీ, బీసీ విద్యార్థులకు విడిగా క్లాసులు పెట్టామన్న సమాచారం ఉంటే ఇవ్వండి.. చర్యలు తీసుకుంటాం అన్నారు మంత్రి లోకేష్.. అయితే, సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానాలకు పొంతన లేదని విపక్షనేత బొత్స సత్యనారాయణ విమర్శించారు.. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణపై ప్రశ్న అడిగాం.. ఫీజుల నియంత్రణ కోసం కమిటీ- వేస్తున్నామా? లేదా? అని అడిగాం.. ఆర్టీఈ యాక్ట్ గురించి తీసుకున్న చర్యలేంటి అని ప్రశ్నించారు బొత్స.. అయితే, నేను అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలన్నారు. ప్రభుత్వం 50 వేల మంది పిల్లలకు ఆర్టీఈ ప్రకారం విద్యను అందించాం అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.. శాసన మండలిలో వైఎస్సార్‌సీపీ వాయిదా తీర్మానాన్ని మండలి ఛైర్మన్ తిరస్కరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై వైఎస్సార్‌సీపీ చర్చకు పట్టుబట్టింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై మంత్రి నారా లోకేష్ అబద్ధపు వ్యాఖ్యలను ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. మేం బకాయి పెట్టినట్లు- లోకేష్ చేస్తున్న వ్యాఖ్యలు అవాస్తవం అని బొత్స మండిపడ్డారు. ఈ క్రమంలో మంత్రి నారా లోకేష్‌కు మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణల మధ్య వాగ్వివాదం జరిగింది. సభలో సీనియర్, జూనియర్ అనే తేడాలు ఉండవు. ఎవరైనా సభా మర్యాదలు పాటించాలి. కొన్ని పరుష పదాలు వాడకూడదు.. కొన్ని నేర్చుకోండి. మంత్రి లోకేష్ చెప్పినట్లుగా మేం బకాయిలు పెట్టామన్నది అవాస్తవం. చర్చకు రండి మేము సిద్ధంగా ఉన్నాం. సభను తప్పుదోవ పట్టించి ప్రజలు మధ్య పెడితే కుదరదని బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో అవుట్ సోర్సింగ్ వర్కర్లకు పథకం అమలు అయ్యింది.. వారికి ఇప్పుడు నిలిపివేశారు.. వారికి అమలు చేసే అవకాశం ఉందా? అంటూ మండలి ఛైర్మన్ మోషేన్ రాజు.. మంత్రి లోకేష్‌ను అడిగారు మున్సిపాలిటీల్లో పనిచేసే వర్కర్స్ జీతాలు 12 వేలు.. రూరల్ ప్రాంతంలో 10 వేల కంటే తక్కువ ఉన్నవారికి పథకం వర్తిస్తుందని మంత్రి లోకేష్. సమాధానమిచ్చారు. మున్సిపాలిటీలో 18 వేలు వేతనం ఉంది.. మీరు 12 వేలు నిబంధన పెడితే పథకం ఏ విధంగా వాళ్లకు అందుతుందంటూ మండలి ఛైర్మన్ ప్రశ్నించారు. దీంతో పరిశీలిస్తామని మంత్రి లోకేష్ చెప్పారు. తల్లికి వందనంపై చర్చలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు రమేష్ యాదవ్, బొమ్మి ఇజ్రాయేలు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం విద్యార్థుల కోసం అమ్మఒడి కార్యక్రమాన్ని తీసుకువచ్చారు. ఈ ప్రభుత్వం దాన్ని కాపీ కొట్టి తల్లికి వందనం అని పేరు పెట్టారు. 67 లక్షల మందికి విద్యార్థులకు పథకం ఇస్తామని 54 లక్షల మందికి మాత్రమే ఇచ్చారు. మొదటి ఏడాది ఎగ్గొట్టారు.. రెండో ఏడాది అరకొరగా ఇచ్చారు. నిబంధనల పేరుతో అనర్హుల సంఖ్యను పెంచారు. కరెంట్ బిల్లు 300 దాటినా పథకం కట్ చేశారని అన్నారు. ఇకపోతే శాసన మండలి నుంచి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు వాకౌట్ చేశారు. హోంమంత్రి అనిత వ్యాఖ్యలకు నిరసనగా వాకౌట్ చేశారు. హోంమంత్రి వ్యాఖ్యలపై వైఎస్సార్‌సీపీ సభ్యులు అభ్యంతరం తెలిపారు.

# మేమంతా గిరిజనేతరులమే

**మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు**

**మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదన**

**స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్) :**

ములుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. మండల పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పేర్కొంటూ గతంలో హైకోర్టు ప్రకటించడంపై ఆయా గ్రామాల గిరిజనేతరులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మంగపేట మండలంలోని 23 గ్రామాలు గిరిజన పరిధిలో లేవని 1950లో రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ అయ్యాయి. మేమంతా గిరిజనేతరులమే.. మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు అంటూ మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదించారు. దీంతో స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం ఇచ్చింది. దీనిపై 2013లో గిరిజన సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. నిజాం ఆర్డర్ ఆధారంగా గిరిజన గ్రామాలుగా పరిగణించాలని తీర్పు ఇచ్చింది. రాష్ట్రపతి ఉత్తర్వులను పక్కన పెట్టి.. నిజాం ఇచ్చిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవడంపై స్థానికులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పరిగణించవద్దని పిటిషన్‌లో పేర్కొన్నారు. 1950లో రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వుల్లో మంగపేట మండలంలో 23 గ్రామాలు లేవని గిరిజనేతరుల తరఫు న్యాయవాది విష్ణువర్ధన్ రెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ స్టే ఇవ్వాలని కోరారు. దీంతో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం.. హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. మంగపేట పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికలపైనా స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# వరంగల్‌లో కొత్తగా వెల్‌నెస్ సెంటర్

**ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి వెల్లడి**

హైదరాబాద్,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్): వరంగల్‌లో కేంద్ర ప్రభుత్వం సైన్యాధారిత ఉద్యోగులు, పింఛన్ పొందే పౌరులకు మరింత మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడానికి కొత్త సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ వెల్‌నెస్ సెంటర్ ని ఆమోదించింది. ఈ సౌకర్యం ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్‌లకు ఉపయోగపడనుంది. అయితే, సీజీఎచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్‌లో ప్రాథమిక క్షఉ చికిత్సలు సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉంటాయి. నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ కార్యక్రమం ప్రారంభించడం, ఉద్యోగుల సంక్షేమం, సామూహిక ఆరోగ్య పరిరక్షణపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యతను మళ్ళీ ప్రస్తావిస్తుంది. ఇది 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్' దార్శనికతకు సాక్ష్యంగా ఉంటుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. వరంగల్‌లో కొత్త వెల్‌నెస్ సెంటర్ ఆమోదం పొందిన విషయాన్ని ఎక్స్ లో పోస్ట్ చేశారు కిషన్ రెడ్డి. ఈ కొత్త సౌకర్యం ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్లు, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తుండటం, ప్రాంతీయ ఆరోగ్య రంగానికి కీలక చొరవగా ఉంటుంది.

# చార్మినార్ వద్ద బిజెపి బతుకమ్మ

**హైదరాబాద్,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్):**

బతుకమ్మ పండుగను పురస్కరించుకుని బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో చార్మినార్ వద్ద ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలో పార్టీ శ్రేణులు, ప్రజలు, సాంస్కృతిక ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ వేడుకలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, తమిళ్‌నాడు బీజేపీ నేత, సినీ నటి కుష్బూ, మాజీ మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి పాల్గొన్నారు. చార్మినార్ ప్రాంగణంలో పూలతో అలంకరించిన బతుకమ్మ ఆడిపాడారు. బతుకమ్మ పాటల కార్యక్రమాలు నిర్వహించారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు, పిల్లలు సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ నృత్యం చేసి, పండుగ జరుపుకున్నారు. ఈ వేడుకల్లో కుష్బూ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ మనందరి లక్ష్యం

**ఆరోగ్యం కాపాడుకోవడం అతి ముఖ్యం**

**ఏపీలో 98 శాతం ఆస్పత్రుల్లోనే ప్రసవాలు**

**సిజేరియన్ల నిరోధానికి తక్షణ చర్యలు**

**అసెంబ్లీలో వైద్యారోగ్యశాఖపై చర్చలో సీఎం చంద్రబాబు**

**అమరావతి,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్) :**

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ మనందరి ఆకాంక్ష అని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో మంగళవారం వైద్యా, ఆరోగ్య శాఖ పై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. 2026 నాటికి ఏపీలో 5.37 కోట్ల మంది జనాభా ఉంటారని వెల్లడించారు. 2047 నాటికి భారత్ జనాభా 162 కోట్లు దాటుతుందని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. 2047 నాటికి చైనా జనాభా 100 కోట్లే ఉంటుందని తెలిపారు. ఆరోగ్యం కాపాడుకోవడం అతి ముఖ్యమని సూచించారు. దక్షిణాదిలో జనాభా క్రమంగా తగ్గుతోందని చెప్పుకొచ్చారు. యూపీ, బిహార్ వల్లే జనాభా బ్యాలెన్స్ అవుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా తగ్గుతోందని తెలిపారు. ఏపీలో పీహెచ్‌సీల సంఖ్య జాతీయ సగటు కంటే ఎక్కువ అని వివరించారు. డబళయ్లూహెచ్‌వో ప్రకారం మెడికల్ ఆఫీసర్లు మనదగ్గరే ఎక్కువ అని చెప్పుకొచ్చారు. ఏపీలో ప్రస్తుతం 1.15 లక్షలమంది వైద్యులు ఉన్నారని వెల్లడించారు. భారతదేశంలో సగటు- జీవితకాలం 70 ఏళ్లు అని వివరించారు.మనదేశంలో ఇమ్యూనైజేషన్ 97 శాతమని చెప్పుకొచ్చారు. ఏపీలో 98 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని వెల్లడించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు 42 శాతమేనని వివరించారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు 78 శాతం సాధించామని వెల్లడించారు. త్వరలో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులో 100 శాతం సాధిస్తామని ఉద్ఘాటించారు. గర్భిణుల్లో అనీమియా 32 శాతం ఉందని తెలిపారు. సిజేరియన్‌లో మనమే నెంబర్‌వన్.. ఇది సరికాదని చెప్పుకొచ్చారు. 90 శాతం సిజేరియన్లు ప్రైవేట్ ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో 90 శాతం సిజేరియన్ ఆపరేషన్లు ప్రైవేటు- ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని.. తమ ప్రభుత్వం ఇలాంటి ధోరణిని ఏమాత్రం ఆమోదించ బోదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గర్భిణులకు సురక్షిత ప్రసవంపై అవగాహన కల్పించాలని, యోగా నేర్పించే పరిస్థితి రావాలని.. దీనిపై ఇప్పటు-÷-నంచే శ్రద్ధ పెట్టాలని, పిలిచి మాట్లాడాలని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు సూచించారు. ఎప్పుడైనా సరే ఆపరేషన్.. ఆపరేషనే. భగవంతుడు ఇచ్చిన సహజసిద్ధమైన శరీరాన్ని కోయడం మంచిది కాదు. సిజేరియన్‌లో అగ్రస్థానంలో ఉన్నాం.. ఇది సరికాదు. ఇలాంటివి ఎలా నియంత్రించాలో ఆలోచించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో 98 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరిగితే.. అందులో 42 శాతం ప్రభుత్వాస్పత్రుల్లో జరుగుతున్నాయని అన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా క్రమంగా తగ్గుతోంది. అభివృద్ధి చెందిన దేశాల్లోనూ తగ్గిపోతోంది. యూపీ, బిహార్ వల్లే భారత్‌లో జనాభా బ్యాలెన్స్ అవుతోంది. ఏపీలో పీహెచ్‌సీల సంఖ్య.. జాతీయ సగటు కంటే ఎక్కువగానే ఉంది. డబ్ల్యూహెచ్‌వో ప్రకారం మెడికల్ ఆఫీసర్లు మన వద్ద ఎక్కువే ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1.15 లక్షల మంది వైద్యులు ఉన్నారు. మన దేశంలో సగటు- జీవిత కాలం 70 ఏళ్లుగా ఉంది. ఇమ్యునైజేషన్ 97 శాతం సాధించాం. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు 78 శాతం సాధించాం. త్వరలోనే వంద శాతం సాధిస్తాం. గర్భిణుల్లో అనీమియా 32 శాతంగా ఉందని వివరించారు.

# నెలల తరబడి పెండింగ్‌లో రేషన్ కమీషన్

**కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డ హరీష్ రావు**

**హైదరాబాద్,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్):**

నెలల తరబడి రేషన్ కమిషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు మండిపడ్డారు. పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ, వారి ఆకలి తీర్చుతున్న రేషన్ డీలర్లకు.. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల తీరుతో పస్తులుండే పరిస్థితి రావడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించిన కమిషన్ అందక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటు-ంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దారుణమని అన్నారు. రేషన్ డీలర్లు మంగళవారం నగరంలోని తన నివాసంలో హరీష్‌రావును కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, అభయహస్తం పేరిట విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు 5 వేల గౌరవ వేతనంతో పాటు- కమిషన్ పెంపు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదని, ఎన్నికల ముందు అబద్దపు హామీలతో నమ్మించి, ఇప్పుడు నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటలు తప్ప చేతలులేని కోతల ప్రభుత్వం ఇది అని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సచివాలయానికి రేషన్ డీలర్లను ఆహ్వానించి వారి సమస్యలను విని పరిష్కరించామని గుర్తు చేశారు. మెట్రిక్ టన్నుకు ఇచ్చే కమిషన్‌ను 900 నుంచి 1400 రూపాయలకు పెంచామని, ప్రభుత్వంపై 139 కోట్ల అదనపు భారం పడుతున్నా రేషన్ డీలర్ల సంతోషం కోసం కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. 2014లో మెట్రిక్ టన్నుకు 200 రూపాయలుగా ఉన్న కమిషన్‌ను, 1400 రూపాయలకు పెంచామని, 17వేలకు పైగా ఉన్న రేషన్ డీలర్ల ముఖాల్లో చిరునవ్వులు నింపామని అన్నారు. కమిషన్ చెల్లించడమే కాదు, కరోనా సమయంలో సేవలందిస్తూ మరణించిన 100 మంది డీలర్ల వారసులకు కారుణ్య నియామకం కింద డీలర్‌షిప్ మంజూరు చేశామని చెప్పారు. రేషన్ డీలర్‌షిప్ వయో పరిమితిని 40 నుంచి 50 ఏళ్లకు పెంచామని అన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీని సైతం అమలు చేయకుండా రేషన్ డీలర్ల పాలిట శకునిలా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. రేషన్ డీలర్లకు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సంబురాన్ని లేకుండా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ వైఖరిని హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కేంద్ర ప్రభుత్వ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సెప్టెంబర్ కమిషన్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు- 5 వేల గౌరవ వేతనం, కమిషన్ పెంపు ప్రకటించాలని హరీష్‌రావు బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.



## కెసిఆర్ ఇచ్చిన నిధులతోనే బీర్కూర్ అభివృద్ధి

**మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి**





**నిజామాబాద్,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్) :**

గత ప్రభుత్వంలో కేసీఆర్ ఇచ్చిన నిధులతోనే బీర్కూర్‌ను అభివృద్ధి చేశానని ప్రస్తుత ప్రభుత్వ వ్యవసాయ సలహదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గతంలో ఎన్నో విధాలుగా నియోజకవర్గానికి నిధులు తీసుకుని వచ్చానని అన్నారు. బీర్కూర్ ఎస్సీ వాడలో రూ.65 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు- చేసిన సభలో మాట్లాడారు. సొంత స్థలాలు ఉన్నవారు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు బోనస్ ఇచ్చే ఆలోచనలో ఉందని చెప్పారు. ఆగ్రో ఛైర్మన్ కాసుల బాల్ రాజ్, సొసైటీ- ఇన్‌ఛార్జి ఛైర్మన్ రాములు, శంకర్, శశికాంత్, రాములు, కాంతు రెడ్డి, బస్వరాజ్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌కు అరుదైన గౌరవం

**తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025కు ఆహ్వానం**

**హైదరాబాద్,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలో జరగనున్న ప్రతిష్టాత్మక 'తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానాన్ని తాల్ హాస్పిటల్స్ సీఈఓ శ్రీ సాయి గుండవెల్లి హైదరాబాద్‌లో కేటీఆర్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ- మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ కూడా గుండవెల్లి వెంట ఉన్నారు. అక్టోబర్ 24న కాలిఫోర్నియాలోని యూనివర్సిటీ- ఆఫ్ కాలిఫోర్నియా శాన్ డియాగో (÷ఖఈ÷ూఉ)లో ఈ 'హెల్త్‌ఫెస్ట్ 2025' నిర్వహించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య నిపుణులు, విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలు, మార్పు తీసుకొచ్చేవారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భవిష్యత్ ఆరోగ్య సంరక్షణపై చర్చించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యక్తిగత వైద్యం, డిజిటల్ హెల్త్‌కేర్ ఆవిష్కరణలు, సమీకృత వైద్య సంరక్షణ, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఆరోగ్య సేవలకు మార్గాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఈ అంతర్జాతీయ కార్యక్రమంలో కేటీ-ఆర్ కీలకోపన్యాసం ఇవ్వనున్నారు. తెలంగాణలో -టె-క్నాలజీ ఆధారిత పాలన, ఆవిష్కరణలతో కూడిన అభివృద్ధి, ఆరోగ్య రంగంలో తీసుకువచ్చిన విధానాలు ప్రపంచ ప్రజలకు ఎంతో విలువైనవిగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఆహ్వానాన్ని కేటీఆర్ అంగీకరించినందుకు టచ్-ఎ-లైఫ్ ఫౌండేషన్ ధన్యవాదాలు తెలిపింది. హెల్త్‌ఫెస్ట్ 2025లో ఆయన భాగస్వామ్యం ఈ వేదికపై అర్థవంతమైన చర్చలకు దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## నల్గొండ ఎప్పటికీ కాంగ్రెస్ అడ్డానే

**కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం: కోమటిరెడ్డి**

**నల్లగొండ,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్):**

బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలయ్యిందని..అది మునిగిపోయే నావ అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన ఆయన.. నల్గొండ జిల్లాలో ఓ నాయకుడు ఉన్నాడు.. ఎప్పుడూ గెలిచిన రెండు వేల లోపు మెజార్టీనే ఇక మళ్ళీ గెలవడని జగదీష్ రెడ్డిని ఉద్దేశించి సెటైర్ వేశారు. నల్గొండ గడ్డ కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.. కాంగ్రెస్ కండువా మోసే నిఖార్సైన కార్యకర్తలే పార్టీకి బలం అని చెప్పారు. 30 ఏళ్లుగా తనను అక్కున చేరుకున్న కార్యకర్తలకు ఏమిచ్చినా ఋణం తీర్చుకోలేనన్నారు. ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేర్చే బాధ్యత కార్యకర్తలదేనని చెప్పారు. గ్రామీణ రోడ్లు అన్ని డబుల్ రోడ్లుగా మారుస్తా .. విద్యా,వైద్యంలో ఇంకా మెరుగైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా వంద శాతం కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడాలని చెప్పారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.



## జిఎస్టీపై ఎనిమిదేళ్లుగా దోపిడీ

**ఇప్పుడేమో సంబరాలా: పొన్నం ఆగ్రహం**

**హైదరాబాద్,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్) :**

జీఎస్టీ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటన దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. దేశ ప్రజలను దోచుకునేందుకే నాడు జీఎస్టీని ఆయుధంగా వాడారని, వాళ్లే పన్నులు వేసి, వాళ్లే తగ్గించి, ఇప్పుడు వాళ్లే సంబురాలు చేసుకుంటున్నారని దీనిని మించిన మూర్ఖత్వం మరొకటి ఉండదని ఆయన దుయ్యబట్టారు. మంగళవారం గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ 8 ఏళ్లుగా జీఎస్టీ పేరుతో పేదల రక్తం తాగి ఇప్పుడు పేదలకు లబ్ధి చేసినట్టు- బిజెపి నాయకులు బిల్డప్ ఇస్తున్నారని ఆయన ఫైర్ అయ్యారు. జీఎస్టీ తగ్గింపు అంత ఎన్నికల డ్రామా అని, ఇంకా జీఎస్టీ ఫలాలు పేదోడికి అందలేదన్నారు.

## జిఎస్టీతో ముందే వచ్చిన దసరా,దీపావళి

**కాంగ్రెస్ హయాంలో 28శాతంతో దోచుకున్నారు**

**విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న రఘునందన్**

**విజయవాడ,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్):**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2025లో దసరా, దీపావళి పండుగలను జీఎస్టీ రూపంలో ముందుగానే తీసుకువచ్చారని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఉద్ఘాటించారు. కొంతమంది తెలివి లేని వాళ్లు జీఎస్టీ గురించి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. వాళ్లందరికీ మంచి బుద్ధి ప్రసాదించాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గా మల్లేశ్వరస్వామిని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మీడియాతో ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడారు. అమ్మవారి ఆలయంలో దర్శన ఏర్పాట్లు- చాలా బాగున్నాయని వివరించారు. దసరా ఏర్పాట్లు బాగా చేసిన కలెక్టర్, ఆలయ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఆలయ కమిటీలు ఇంకా వేసినట్లు- లేదని, త్వరలో వేస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు ఎంపీ రఘునందన్‌రావు. జీఎస్టీ రూపంలో గతంలో ప్రజలపై విపరీతమైన భారాలు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మండిపడ్డారు. గతంలో కాఫీ మీద కూడా జీఎస్టీ 28 శాతం ఉండేదని గుర్తుచేశారు. దేశ ప్రజల కోసం పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నిండు నూరేళ్లు ఆయుష్షు ఇవ్వాలని అమ్మవారిని కోరుకున్నానని పేర్కొన్నారు. 4 స్లాబులుగా ఉండే జీఎస్టీని 2 శ్లాబులుగా చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుందని ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు.

## పిసి ఘోష్ కమిషన్ నివేదికను కొట్టేయండి

**హైకోర్టులో సవాల్ చేసిన ఐఎఎస్ స్మితా సబర్వాల్**

**హైదరాబాద్,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్):**

సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం అంశంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను హైకోర్టులో ఆమె సవాల్ చేశారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని సవాల్ చేసిన ఆమె.. ఆ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నివేదిక ఆధారంగా తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరినట్లు- సమాచారం. ప్రస్తుతం ఈ పిటిషన్ రిజిస్ట్రీ పరిశీలనలో ఉండగా.. పరిశీలన పూర్తయి లిస్ట్ అయిన తర్వాత విచారణకు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ వ్యవహారంలో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషీ హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు ఇటీ-వల ఊరట లభించింది. కమిషన్ నివేదిక సిఫారసుల ఆధారంగా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోరాదంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. మరోవైపు, ఈ నివేదికను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌లో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను కేసీఆర్, హరీశ్‌రావుల పిటిషన్‌తోపాటు- అక్టోబరు 7కి హైకోర్టు వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా స్మితా సభర్వాల్ సైతం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

## దూసుకెళ్తున్న బంగారం ధరలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్):**

బంగారం ధర రోజురోజుకు రికార్డు స్థాయిలో దూసుకెళ్తోంది. తాజాగా దిల్లీలో మరో రూ.2 వేలకుపైగా పెరిగి రూ.1,18,900లకు చేరుకుంది. ముందు రోజు రూ.1,16,000గా నమోదైన విషయం తెలిసిందే. అటు- వెండి కూడా భారీగా పెరిగింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం దిల్లీ మార్కెట్‌లో కిలో వెండి రూ.1,39,600కు చేరుకుంది. ఓవైపు డాలరుతో రూపాయి విలువ కనిష్ఠ స్థాయికి పడిపోవడం, హెచ్-1బీ వీసా రుసుము పెంపు నేపథ్యంలో బంగారం ధర సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది.

## కామారెడ్డి వరద నష్టంపై రీ సర్వే చేయాలి

**సాయం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన**

**కేంద్రం ఇచ్చిన నిధులనే వాడుకుంటున్న రాష్ట్రం**

**మీడియా సమావేశంలో మండిపడ్డ ఎంపి అర్వింద్**

**నిజామాబాద్,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్):**

కామారెడ్డిలో వరద నష్టం అంచనాపై రీ సర్వే చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సూచించారు. కామారెడ్డిలో వరద నష్టానికి ఒక్క పైసా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటోందని గుర్తుచేశారు. మాధవనగర్, మామిడిపల్లి, అర్సపల్లి రైల్వే బ్రిడ్జిల కోసం బీజేపీ ఉద్యమాలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మూడు ప్రాంతాల్లో ఆందోళనలు చేయాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వరద నష్టం నిధులను ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర వేషాలు వేస్తోందని ఎంపీ అర్వింద్ విమర్శించారు. మంగళవారం నిజామాబాద్‌లో అర్వింద్ మీడియాతో మాట్లాడారు. కామారెడ్డిలో వరద నష్టం ఇవ్వకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వం మాదిరిగానే చిల్లర వేషాలనూ కాంగ్రెస్ కూడా వేస్తోందని ధ్వజమెత్తారు. నిజామాబాద్‌లో టీ-పీసీసీ అధ్యక్షులు, ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నా పెండింగ్ పనులకు నిధులు ఎందుకు తేవడం లేదని ప్రశ్నించారు. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని.. ఆల్మట్టి పెంపుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తేల్చుకోవాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ సవాల్ విసిరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని ధ్వజమెత్తారు. ప్రత్యామ్నాయంగా తెలంగాణలోని ప్రజలు నమ్మకంతో బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు. రైతు బంధు నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షలాది మంది రైతులకు ఏ ఒక్కసారి ఆపకుండా పీఎం కిసాన్ యోజన నిధులు జమ చేస్తున్నారని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ డబ్బులు కూడా ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, ఉద్యోగులు నేడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ పాలన వైపు చూస్తున్నారని వెల్లడించారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని దిశానిర్దేశం చేశారు.

## డిసిసి అధ్యక్షుల నియామకంపై కసరత్తు

**పరిశీలకులతో నివేదికలు సిద్ధం చేస్తున్న పార్టీ**

**హైదరాబాద్,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో డీసీసీ అధ్యక్షుల నియామక పక్రియను సీరియస్‌గా ప్రారంభించడానికి ముందుగా 22 మంది పరిశీలకులను కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నియమించింది. ఈ నియామక పక్రియలో జిల్లా స్థాయి బాధ్యతలు పరిశీలకులకి అప్పగించబడ్డాయి. ప్రత్యేకంగా నియమించబడిన పరిశీలకులు ప్రతి జిల్లాలో డీసీసీ అధ్యక్షుల ఎంపికపై సూపర్ పవర్స్ కలిగి ఉంటారు. దీని ద్వారా నియామక పక్రియ పూర్తిగా పారదర్శకంగా, సమగ్రంగా జరుగుతుందని పార్టీ వర్గాలు అంటున్నాయి. తెలంగాణలోని డీసీసీ అధ్యక్షుల ఎంపిక కోసం పరిశీలకులు సీరియస్‌గా కసరత్తు చేస్తున్నారు. అన్ని నియామకాలు, నియమాలు కఠినంగా పరిశీలించి, అనవసర అడ్డంకులు లేకుండా అధ్యక్షులను ఎంచుకోవడం కోసం ఈ ప్రయత్నం జరుగుతోంది. పరీక్షల తర్వాత, పరిశీలకులు జిల్లా అధ్యక్షుల ఎంపికను ముగించి, ఆఒఈఈ అధికారికంగా ప్రకటించనుంది. త్వరలోనే తెలంగాణలో ప్రతి జిల్లాకు డీసీసీ అధ్యక్షులు పూర్తి స్థాయిలో నియమించబడతారు. ఈ చర్య, కాంగ్రెస్ పార్టీలో లోకల్ లెవల్ నాయకత్వాన్ని పునర్నిర్మించడానికి, కేంద్రం , రాష్ట్ర నాయకత్వం మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడానికి కీలకంగా ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## గోడకూలి తండ్రీకూతుళ్ల మృతి

**నిజామాబాద్,సెప్టెంబర్23(జై భీమ్ న్యూస్):**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గోడ కూలి తండ్రి, కుమార్తె మృతి చెందారు. మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు-చేసుకుంది. ఇంటి పక్కనే ఉన్న రైస్‌మిల్ గోడ కూలి వీరు నివాసం ఉంటున్నన రేకుల షెడ్డుపై పడింది. దీంతో షెడ్డులో నిద్రిస్తున్న ఇందూరు మహేష్ కుమార్, నెలల వయసు ఉన్న చిన్నారి ప్రాణాలు కోల్పోయారు. చిన్నారి తల్లి మహేశ్వరికి తీవ్ర గాయాలు కాగా.. స్థానిక ఆస్పత్రికి తరలించారు. సోమవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షానికి రైస్‌మిల్ గోడ పూర్తిగా తడిసిపోయి కూలినట్లు స్థానికులు చెబుతున్నారు.



# మోడీ స్ఫూర్తిదాయక నేత: జాన్వీకపూర్

భారత ప్రధాని మోదీ నిర్ణయాలు అందరికీ స్ఫూర్తినిస్తాయని బాలీవుడ్ నటి జాన్వీకపూర్ అన్నారు. ముంబయిలో జరిగిన 'మేరా దేశ్ పహ్లే: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ శ్రీ నరేంద్రమోదీ' ప్రీమియర్‌లో పాల్గొన్న జాన్వీకపూర్.. మోదీపై అభిమానాన్ని చాటుకున్నారు. ఆ ఈవెంట్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'ఈ కార్యక్రమానికి హాజరుకావడం నాకు చాలా ఆనందంగా ఉంది. దేశంలోని వారందరికీ మోదీ కథ గురించి తెలుసు. కానీ, ఒక నటిగా ఈ ఈవెంట్‌కు రావడం, ఆయన కథ వినడం నాకు చాలా సంతోషంగా ఉంది. మోదీ జీవితం, ఆయన దేశం కోసం తీసుకొనే నిర్ణయాలు అన్నీ ఎంతో స్ఫూర్తిదాయకం. ఆయన చేసే ప్రతి పని అందరికీ స్ఫూర్తినిస్తుంది' అని జాన్వీకపూర్ అన్నారు. 'మేరా దేశ్ పహ్లే: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ శ్రీ నరేంద్రమోదీ' విషయానికొస్తే.. ప్రముఖ రచయిత మనోజ్ ముంతాషిర్ ఈ కాన్సర్ట్‌ను ఏర్పాటుచేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన బాల్యం నుంచి జాతీయనాయకుడిగా ఎదిగిన తీరును పాట రూపంలో అందించారు. ముంబయిలో జరిగిన ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై సందడి చేశారు. మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా ఈ కాన్సర్ట్‌ను నిర్వహించారు.

## ఓజీ అడ్వాన్స్ బుకింగ్ హంగామా

అగ్ర కథానాయకుడు పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓజీ. ఈ సినిమాకు సుజిత్ సైన్ దర్శకత్వం వహిస్తుండగా.. డీవీవీ ఎంటర్-టైనమెంట్స్ బ్యానర్‌పై దానయ్య నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే తాజాగా ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకుంది చిత్రయూనిట్. ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ ఓపెన్ అయినట్లు చిత్రబృందం ప్రకటించింది. బుకింగ్ వెబ్‌సైట్స్ బుక్ మై షో(ఇ÷ఖ ః÷ూ ÷ూరూ)తో పాటు- డిస్ట్రిక్ట్ యాప్‌లలో ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ అందుబాటులో ఉన్నాయని పేర్కొంది.



# నాలుగుసార్లు మృత్యుముఖం నుంచి బయటపడ్డా

**కాంతారా నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి వెల్లడి**



'కాంతార చాప్టర్ 1' షూటింగ్ సమయంలో నాలుగు సార్లు తాను చనిపోయేంత ప్రమాదం జరిగిందని.. ఆ దేవుడే తనను కాపాడాడని నటుడు, దర్శకుడు రిషబ్‌శెట్టి అన్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా దీని ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. అందులో రిషబ్, రుక్మిణి వసంత్ పాల్గొన్నారు. కాంతార షూటింగ్‌లో జరిగిన ప్రమాదాల గురించి రిషబ్ స్పందించారు. షూటింగ్ సమయంలో తనకు నాలుగుసార్లు ప్రమాదం జరిగిందని రిషబ్ తెలిపారు. అప్పుడే తాను చనిపోయేవాడినేనని, ఆ దేవుడే తనను కాపాడాడని అన్నారు. ఆ దేవుడి ఆశీస్సులు ఉన్నాయి కాబట్టే ఈ చిత్రం పూర్తయిందని చెప్పారు. ఈ సినిమా కోసం టీ-మ్ అంతా మూడు నెలలు నిరంతరం పని చేసిందని విశ్రాంతి కూడా తీసుకోలేదని తెలిపారు. ప్రతిఒక్కరూ దీన్ని వారి సొంత సినిమాగా భావించారని చెప్పారు. అలా అనుకున్నారు కాబట్టే ఎన్నో సవాళ్లు ఎదురైనా వాటిని అధిగమించగలిగామన్నారు. సెట్‌లో ఎన్నో ప్రమాదాలు జరిగాయని..అవన్నీ మీడియాలో వచ్చాయని వివరించారు. ఈ సినిమా ప్రారంభంలో చిత్రబృందంలోని వారంతా కొన్ని ప్రతిజ్ఞలు చేశారంటూ షేర్ అయిన పోస్టర్లపై రిషబ్ శెట్టి స్పందించారు. అవన్నీ ఫేక్ అని అన్నారు. కాంతార చాప్టర్ 1' టీ-మ్‌లోని వారు ధూమపానం, మద్యపానం, మాంసాహారానికి దూరంగా ఉన్నారని, ఈమేరకు వాళ్లు ప్రతిజ్ఞ చేసినట్లు- కొన్ని వార్తలు వచ్చాయి. నేను ప్రొడక్షన్ వారిని అడిగితే అలాంటిదేం లేదన్నారు. ఆ పోస్టర్లు అన్నీ ఫేక్. ఉద్దేశపూర్వకంగా అలాంటివి సృష్టించారంతే. వాటితో మా టీమ్‌కు ఎలాంటి సంబంధం లేదని రిషబ్ తెలిపారు. కాంతార చాప్టర్ 1'లో రిషబ్ శెట్టి సరసన రుక్మిణి వసంత్ నటిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా విడుదల చేసిన ట్రైలర్‌లో ఆమె రాణి పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. నా కెరీర్ ప్రారంభ దశలోనే ఇలాంటి గొప్ప ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం ఆనందంగా ఉంది. టీమ్ సహకారం ఎప్పటికీ మర్చిపోలేను. రిషబ్ గొప్ప నటుడు. కొన్ని సన్నివేశాల్లో ఆయన నటన చూసి ఆశ్చర్యపోయాను. ఈ సినిమా నా ఆలోచనల్లో మార్పు తీసుకువచ్చింది. నా జీవితాన్ని మార్చేసిందని రుక్మిణి ఎమోషనల్ అయ్యారు.

# బేబీబంప్‌తో కత్రినా కైఫ్

బాలీవుడ్ స్టార్ కపుల్ కత్రినా కై-ఫ్, విక్కీ కౌశల్ శుభవార్త చెప్పారు. తల్లిదండ్రులు కాబోతున్నట్లు- తెలుపుతూ ఫొటోను పంచుకున్నారు. వారి జీవితంలో అత్యంత అందమైన దశకు స్వాగతం పలుకు తున్నట్లు- సోషల్ మీడియా వేదికగా తెలిపారు. కొత్త అధ్యాయం ప్రారంభం కానుందంటూ కత్రినా  బేబీ బంప్‌తో ఉన్న ఫొటోను పంచుకున్నారు. దీంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.  కొన్నేళ్ల ప్రేమ ప్రయాణం అనంతరం కత్రినా కైఫ్, విక్కీ కౌశల్ 2021లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. అప్పటి నుంచి కత్రినా తల్లి కానున్నట్లు- ఎన్నోసార్లు వార్తలు వచ్చాయి. ఆమె వదులుగా ఉండే దుస్తులు ధరించిన ప్రతిసారీ సోషల్ మీడియాలో ఈ వార్తపై ప్రచారం జరిగేది. 'అలాంటి శుభవార్త ఉంటే మేమే స్వయంగా మీతో పంచుకుంటాం. సరైన సమయం వచ్చినప్పుడు మేం ఆ విషయాన్ని చెప్పడానికి సిగ్గుపడం' అంటూ ఈ జంట పలు ఇంటర్వ్యూల్లో చెప్పింది. ఇప్పుడు వారు అధికారికంగా ఈ శుభవార్త పంచుకోవడంతో అభిమానులు, సినీ ప్రముఖులు విషెస్ చెబుతున్నారు.కత్రినా 'మల్లీశ్వరి'గా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. వెంకటేశ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాతోనే ఆమె టాలీవుడ్‌లోకి ఎంట్రీ- ఇచ్చారు. ఆ తర్వాత బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన 'అల్లరి పిడుగు'లోనూ సందడి చేసిన విషయం తెలిసిందే. చివరిగా విజయ్ సేతుపతితో కలిసి 'మెర్రీ క్రిస్మస్'తో మెప్పించారు. దీని తర్వాత ఆమె మరో ప్రాజెక్ట్‌ను అంగీకరించలేదు.



HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM